


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:59 MONDAY,JULY 27,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :59 సోమవారం, జూలై 27, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


# జై జవాన్ - జై కిసాన్ - జై యువ

## యువతకు రాజకీయాల్లో మరిన్ని అవకాశాలు కల్పించాలి



- శాసనసభ, లోక్‌సభ ఎన్నికల వయోపరిమితి 21కి తగ్గించాలని రేవంత్ డిమాండ్
- 21 ఏళ్లకే ఐఏఎస్, మేయర్లు అవుతున్నప్పుడు ఎమ్మెల్యేలు ఎందుకు కాకూడదని ప్రశ్న
- ఆగస్టులో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామన్న సీఎం
- గుజరాత్‌లాగే తెలంగాణ అభివృద్ధిపై కేంద్రం దృష్టి పెట్టాలని విజ్ఞప్తి

**తెలంగాణ పత్రిక:** యువతను చట్టసభల్లోకి పెద్ద ఎత్తున తీసుకురావాలనే లక్ష్యంతో, శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే కనీస వయోపరిమితిని 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 21 ఏళ్లకే యువత సివిల్ సర్వెంట్లుగా, మేయర్లుగా బాధ్యతలు చేపడుతు న్నప్పుడు, వారికి చట్టసభల్లో పోటీ చేసే అవకాశం ఎందుకు ఇవ్వకూడదని ఆయన ప్రశ్నించారు. ఐఏఎన్ఎస్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రేవంత్ రెడ్డి ఈ విషయాలు వెల్లడించారు. "21 ఏళ్లకే ఐఏఎస్, –మిగతా2లో



# మల్లన్న భక్తులకు అదిరిపోయే గుడ్‌న్యూస్..

## జస్ట్ రూ.25తో హైదరాబాద్ టూ కొమరవెల్లి ప్రయాణం!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలుగురాష్ట్రాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రముఖ పుణ్యక్షేత్రం.. కొమురవెల్లి మల్లన్న ఆలయాన్ని చేరుకునే మార్గాన్ని మరింత సులభతరం చేస్తూ..హైదరాబాద్ నుంచి కొమురవెల్లి మల్లన్న చెంతకు చేరుకునేందుకు వీలుగా నూతన రైల్వే స్టేషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కొత్త రైల్వేస్టేషన్‌ను కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ప్రారంభించారుకొమురవెల్లి మల్లన్న ఆలయానికి మరో కొత్త శోభ వచ్చింది. రూ. 6 కోట్ల వ్యయంతో కొమురవెల్లిలో నూతనంగా నిర్మించిన రైల్వేస్టేషన్‌ను కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ప్రారంభించారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్వయంగా మొదటి టికెట్ కొనుగోలు మిగతా2లో

# పేదల కోసం కేంద్రం సూపర్ స్కీమ్..



## అత్యంత చవక ధరకే మెడిసిన్స్.. ఎక్కడైనా తీసుకోవచ్చు..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం జన ఔషది కేంద్రాలను అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ కేంద్రాల్లో తక్కువ ఖర్చుతో 2

# త్వరలో ఆర్‌బీఐ కొత్త 'ప్లాస్టిక్ నోట్లు'

## కాగితం నోట్లలా మడతబెట్టొచ్చా? మీ అతిపెద్ద డౌట్‌కు క్లారిటీ..!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పాలిమర్ లేదా ప్లాస్టిక్ నోట్లు సాధారణ కాగితపు నోట్ల కంటే కొద్దిగా భిన్నంగా ఉంటాయి. అందువల్ల, ప్రస్తుత నోట్ల లెక్కింపు యంత్రాలు, నగదు నిర్వహణ యంత్రాలు, ఏటీఎంలను కూడా అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది.




పాలిమర్ నోట్లు ప్లాస్టిక్‌లా కనిపించినప్పటికీ, అవి డెబిట్, క్రెడిట్ కార్డులంత బలంగా ఉండవుభారత కరెన్సీలో ఒక పెద్ద మార్పు రాబోతోంది. ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాగితపు నోట్ల స్థానంలో ప్లాస్టిక్ నోట్లను ప్రవేశపెట్టాలనే తన ప్రణాళికను ప్రకటించింది. ఇందుకోసం-మిగతా2లో



# పేపర్ లీక్ వ్యవహారంపై ప్రధాని మోదీ సంచలన నిర్ణయం.. మరో వీడియో రిలీజ్!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

పేపర్‌లీక్ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ మరో వీడియో రిలీజ్ చేశారు. పరీక్షల నిర్వహణ వ్యవస్థలో పారదర్శకత, విశ్వసనీయత పెంచేందుకు ప్రముఖ సాంకేతిక నిపుణుడు, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నిలేకని నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసిందని ప్రధాని మోదీ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా రిలీజ్ చేసిన వీడియో పేర్కొన్నారు..పేపర్ లీక్ వ్యవహారంపై ప్రధాని మోదీ సంచలన నిర్ణయం.. మరో వీడియో రిలీజ్! పేపర్‌లీక్ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ మరో వీడియో రిలీజ్ చేశారు. పరీక్షల నిర్వహణ వ్యవస్థలో పారదర్శకత, విశ్వసనీయత పెంచేందుకు ప్రముఖ సాంకేతిక నిపుణుడు, ఇన్ఫోసిస్ సహ మిగతా2లో



# గ్రామాల్లో విస్తృతంగా 'జలసిరి' పనులు చేపట్టాలి

**తెలంగాణ పత్రిక:**


ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ జలసిరి' కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో విస్తృత స్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అధికారులను ఆదేశించారు. అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు), డీఆర్‌డీఓలు, జెడ్పీ సీఈఓలు, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన –మిగతా2లో

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో జరిగే మోసాలపై జాగ్రత్త




**హైదరాబాద్, జులై 26:** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ముందస్తు డిపాజిట్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు ప్రజలను లక్ష్యంగా చేసుకునే అవకాశము ందని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. రూ.10 వేల ఈఎండీ చెల్లిస్తే ఇల్లు మంజూరు చేస్తామని, ప్రభుత్వం తరఫున మాట్లాడు తున్నామని చెబుతూ వచ్చే ఫోన్ కాల్స్‌ను –మిగతా2లో

# ప్రైవేట్ కంపెనీలపై హెచ్‌ఆర్‌సీకి అధికారం లేదు




ప్రైవేట్ కంపెనీలపై హెచ్‌ఆర్‌సీకి విచారణ అధికారం లేదన్న హైకోర్టు

హెచ్‌ఆర్‌సీ పరిధి ప్రభుత్వ ఉద్యోగులకే పరిమితమని వెల్లడి

వెల్స్ ఫార్గో కంపెనీ ఉద్యోగినుల వేధింపుల ఫిర్యాదుపై తీర్పు

2

# అమెరికా టారిఫ్‌లపై భారత్‌కు గుడ్‌న్యూస్..



## 12.5% నుంచి 10%కు తగ్గిన అదనపు సుంకం, 45% ఎగుమతులకు మినహాయింపు..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** భారత్-అమెరికా వాణిజ్య చర్చల ఫలితంగా భారతీయ ఉత్పత్తులపై అమెరికా ప్రతిపాదించిన 12.5% అదనపు సుంకాన్ని 10%కు తగ్గించింది. భారత్ చేసే ఎగుమతుల్లో 45% ఉత్పత్తులకు ఈ సుంకం వర్తించదని కేంద్ర వాణిజ్య -మిగతా2లో

## విద్యార్థులపై ప్రాణాంతక దాడికి అనుమతిచ్చింది

# మీరు కాదా?

- కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ లేఖ
- జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై దాడిని ఖండించిన రాహుల్
- శాంతియుత నిరసనపై పెల్లెట్ గన్లు వాడారని తీవ్ర ఆరోపణ
- దాడికి అనుమతి ఎవరు ఇచ్చారో చెప్పాలని లేఖలో డిమాండ్

2



# 21 ఏళ్లకే ఎమ్మెల్యే, ఎంపీ.. కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రతిపాదన

ఐఏఎన్ఎస్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రేవంత్ రెడ్డి ఈ విషయాలు వెల్లడించారు. "21 ఏళ్లకే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా, జిల్లా పంచాయతీ చైర్‌పర్సన్‌లుగా నియమిస్తున్నాం. అలాంటప్పుడు అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి ఎందుకు అనుమతించకూడదు? దేశ జనాభాలో దాదాపు 30 శాతం ఉన్న 'జెన్-జీ' తరం గొంతుక చట్టసభల్లో వినిపించాలి. వారికి ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, మంత్రులుగా పనిచేసే అవకాశాలు రావాలి" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై ఆగస్టు మొదటి వారంలో రాష్ట్ర శాసనసభ, మండలి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి, వయోపరిమితి తగ్గింపు కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించి కేంద్రానికి పంపిస్తామని సీఎం ప్రకటించారు. గతంలో రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయసును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించారని, ఇప్పుడు ఎన్నికల్లో పోటీ చేసే వయసును తగ్గించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన గుర్తుచేశారు. ఇదే సందర్భంగా తెలంగాణ అభివృద్ధిపైనా రేవంత్ మాట్లాడారు. రీజనల్ రింగ్ రోడ్, మెట్రో రైల్, మూసీ నది అభివృద్ధి వంటి ప్రాజెక్టులపై తుది నిర్ణయాలు రావాల్సి ఉందని తెలిపారు. "ప్రధాని మోదీ ఈ దేశానికి ప్రధాని. ఆయన గుజరాత్‌ను, తెలంగాణను వేర్వేరుగా చూడకూడదు. గుజరాత్ తరహాలోనే తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించాలి. వికసిత భారత్ లక్ష్యంలో తెలంగాణ 10 శాతం వాటా అందించాలని కోరుకుంటున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో ఎంపీ, ఎమ్మెల్యేగా పోటీ చేయాలంటే కనీస వయసు 25 సంవత్సరాలు. అదే, రాజ్యసభ సభ్యుడిగా, శాసనమండలి సభ్యుడిగా పోటీ చేయాలంటే కనీస వయసు 30 సంవత్సరాలు ఉండాలి.

# విద్యార్థులపై ప్రాణాంతక దాడికి అనుమతిచ్చింది మీరు కాదా?

దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గత వారం విద్యార్థులపై జరిగిన పోలీసు దాడి ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. విద్యార్థులపై జరిగిన ఈ "క్రూరమైన దాడి"కి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ ఆయన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ఆదివారం ఒక లేఖ రాశారు. ఈ దాడిలో ప్రాణాంతకమైన పెల్లెట్ గన్లను ప్రయోగించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే, జూలై 20న జంతర్ మంతర్ వద్ద "న్యాయమైన, జవాబుదారీతనంతో కూడిన విద్యా వ్యవస్థ" కోసం విద్యార్థులు శాంతియుతంగా నిరసన చేపట్టారని రాహుల్ తన లేఖలో పేర్కొన్నారు. అయితే, భద్రతా బలగాలు వారిపై విచక్షణారహితంగా బలప్రయోగం చేశాయని ఆరోపించారు. భాష్పవాయువుతో పాటు, ప్రమాదకరమైన పెల్లెట్ గన్లను కూడా వాడారని, ఈ దాడిలో వందలాది మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. ముఖ్యంగా, మహిళా విద్యార్థినులను లక్ష్యంగా చేసుకుని, వారి సున్నితమైన భాగాలపై దాడి చేశారని తీవ్రంగా ఆరోపించారు. ఈ ఘటనలో 19 ఏళ్ల విద్యార్థి సాహిల్ లోచాబ్ కంటికి పెల్లెట్ తగలడంతో, అతను శాశ్వతంగా కంటిచూపు కోల్పోయే ప్రమాదం ఉందని రాహుల్ తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను ఉద్దేశించి ఆయన రెండు సూటి ప్రశ్నలు సంధించారు: 1. విద్యార్థులపై పెల్లెట్ గన్ల వంటి ప్రాణాంతక ఆయుధాలను ప్రయోగించడానికి హోం మంత్రిగా మీరు అనుమతి ఇచ్చారా? ఒకవేళ ఇవ్వకపోతే, ఆ అధికారం ఎవరిచ్చారు? 2. సాధారణ దుస్తుల్లో వచ్చి విద్యార్థులను లాఠీలతో కొట్టిన వ్యక్తులు ఎవరు? వారిని రంగంలోకి దించింది ఎవరు? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రాహుల్ డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో దేశవ్యాప్తంగా విద్యార్థి ఆందోళనలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. జంతర్ మంతర్ ఘటనకు అమిత్ షానే ప్రత్యక్ష బాధ్యుడని రాహుల్ గాంధీ గతంలోనే ఆరోపించారు. తాజాగా లేఖ రాయడం ద్వారా ఈ అంశంపై ఒత్తిడిని మరింత పెంచారు. అయితే, రాహుల్ గాంధీ లేఖపై కేంద్ర హోం శాఖ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. శాంతిభద్రతల పరిరక్షణ కోసమే అవసరమైన చర్యలు తీసుకున్నామని ప్రభుత్వ వర్గాలు ఇదివరకే స్పష్టం చేశాయి.

# పేదల కోసం కేంద్రం సూపర్ స్కీమ్..

ఈ కేంద్రాల్లో తక్కువ ఖర్చుతో మెడిసన్స్ కొనుగోలు చేయవచ్చు. జనరిక్ మందులను ఇక్కడ కొనవచ్చు. పేదలకు తక్కువ ధరలకు మెడిసిన్స్ అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో కేంద్రం ఇవి తీసుకొచ్చింది. ప్రధానమంత్రి భారతీయ జనౌషధి కేంద్ర యోజన (పీఎంబీజేపీ) కింద దేశవ్యాప్తంగా జనౌషధి కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం ప్రారంభిస్తోంది. దేశంలోని 784 జిల్లాలకు గాను 776 జిల్లాల్లో ఈ పథకం అమల్లో ఉంది. దాదాపు అన్ని జెనరిక్ మందులు ఈ కేంద్రాల్లో తక్కువ ధరకే ప్రజలకు అందిస్తున్నారు. బ్రాండెడ్ మందులతో పోలిస్తే జన ఔషధి కేంద్రాల్లో అతి తక్కువ ధరకు మెడిసిన్స్ లభిస్తాయి. 2,110 రకాల మందులతో పాటు 315 రకాల సర్జికల్ వస్తువులు, వైద్య వినియోగ వస్తువులు,పరికరాలు అందుబాటులో ఉన్నాయి. అయితే మీరు ఈ కేంద్రాన్ని తెరవడం ద్వారా ఆదాయం పొందవచ్చు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందిఒకేసారి రూ.2 లక్షల ప్రోత్సాహం ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి కేంద్రం ప్రారంభించేందుకు ఒకేసారి రూ.2 లక్షల ప్రోత్సాహం కేంద్ర అందిస్తోంది. అలాగే కేంద్రం తక్కువ ధరలకే మందులను కూడా అందిస్తుంది. ఈ కేంద్రం ఏర్పాటు చేసుకుంటే మందుల అమ్మకాలపై 20 శాతం కమీషన్, ఎక్కువ విక్రయిస్తే ప్రోత్సాహకాలను కూడా అందిస్తుంది. ఏ వ్యక్తి అయినా, ఆసుపత్రి అయినా, స్వచ్ఛంద సంస్థ అయినా, లేదా ఫార్మసిస్ట్ అయినా జన ఔషధి కేంద్రాన్ని తెరవవచ్చు. ఫర్నిచర్, కంప్యూటర్లు, రిఫ్రిజిరేటర్లు మొదలైన వాటి కొనుగోలు కోసం ప్రభుత్వం రూ.2 లక్షలు అందిస్తోంది. ఈ కేంద్రాన్ని తెరవడానికి మీకు కనీసం 120 చదరపు అడుగుల స్థలం ఉండాలి. మీరు స్థలాన్ని అద్దెకు కూడా తీసుకోవచ్చు. అదనంగా మీకు తప్పనిసరిగా ఒక రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ ఉండాలి. జన ఔషధి కేంద్రం ఆమోదం పొందిన తర్వాత ఫార్మసిస్ట్ పేరు, రిజిస్ట్రేషన్ వివరాలను అందించాలి

**దరఖాస్తు ఫీజు ఎంతంటే..?**

మహిళా పారిశ్రామికవేత్త, మాజీ సైనికుడు, దివ్యాంగులు, ఎస్సీ/ఎస్టీ వర్గానికి చెందినవారు ఆకాంక్షిత జిల్లాలు, హిమాలయ ప్రాంతాలు, ద్వీప ప్రాంతాలు, లేదా ఈశాన్య రాష్ట్రాలకు చెందినవారైతే ఒక సర్టిఫికేట్, అండర్‌టేకింగ్ సమర్పించాలి. దరఖాస్తు ఫీజు రూ.5 వేలు ఉంటుంది. మహిళా పారిశ్రామికవేత్తలు, దివ్యాంగులు, ఎస్సీ/ఎస్టీ వ్యక్తులు, మాజీ సైనికులు, మరియు నీతి ఆయోగ్ గుర్తించిన ఆకాంక్షిత జిల్లాలు, హిమాలయ ప్రాంతాలు, ద్వీప ప్రాంతాలు, మరియు ఈశాన్య రాష్ట్రాలకు చెందిన పారిశ్రామికవేత్తలకు ఈ రుసుము చెల్లించకుండానే ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏదైనా వ్యాపారం స్టార్ట్ చేయాలని లేదా మెడికల్ షాప్ పెట్టాలని చాలామంది అనుకుంటూ ఉంటారు. వారికి ఇది మంచి ఎంపికగా చెప్పవచ్చు. మీ వ్యాపారాన్ని కావాల్సిన సాయం కేంద్ర ప్రభుత్వం నుంచి పొందవచ్చు.

## గ్రామాల్లో విస్తృతంగా 'జలసిరి' పనులు చేపట్టాలి

కింద గ్రామాల్లో ఇంకుడు గుంతలు, ఊట కుంటలు, పంట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ పనులను విస్తృతంగా చేపట్టి కూలీలకు ఉపాధి కల్పించాలని సూచించారు. గ్రామసభల ద్వారా ప్రజల్లో నీటి సంరక్షణపై అవగాహన కల్పిస్తూ, ఆగస్టు 15 నాటికి అన్ని గ్రామాల్లో ఈ పనులు పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. వర్షపు ప్రతి చుక్కను భూమిలోకి ఇంకించి భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. మండల స్థాయిలో గ్రామీణ నీటి సరఫరా ఏఈ, పంచాయతీరాజ్ ఏఈ, ఎంపీడీవో, ఎంపీఓ, ఏపీఓలతో కమిటీలను ఏర్పాటు చేసి పనులను పర్యవేక్షించాలని సూచించారు. జలసిరి కార్యక్రమాలను ప్రతి గ్రామంలో పండుగ వాతావరణంలో నిర్వహిస్తూ, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, కూలీలకు ఎక్కువ పనిదినాలు కల్పించడంతో పాటు పథక నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. అలాగే వనమహోత్సవంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు.

## త్వరలో ఆర్‌బీఐ కొత్త 'ప్లాస్టిక్ నోట్లు'..

పాలిమర్ నోట్లు ప్లాస్టిక్‌లా కనిపించినప్పటికీ, అవి డెబిట్, క్రెడిట్ కార్డులంత బలంగా ఉండవుభారత కరెన్సీలో ఒక పెద్ద మార్పు రాబోతోంది. ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాగితపు నోట్ల స్థానంలో ప్లాస్టిక్ నోట్లను ప్రవేశపెట్టాలనే తన ప్రణాళికను ప్రకటించింది. ఇందుకోసం ఇప్పటికే టెండర్లను పిలిచారు. ఈ కొత్త ప్లాస్టిక్ నోట్ల గురించి సామాన్య ప్రజల మదిలో అనేక ప్రశ్నలు మెదులుతున్నాయి. ఇవి ప్లాస్టిక్ నోట్లు కాబట్టి, డెబిట్ కార్డులు, క్రెడిట్ కార్డుల వలె దృఢంగా ఉంటాయా? ప్లాస్టిక్ నోట్లను మడవవచ్చా?రిజర్వ్ బ్యాంక్ ప్రస్తుతానికి పైలట్ ప్రాజెక్ట్‌గా రూ.10, రూ.20 నోట్లను ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ నోట్లకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తే, మిగిలిన నోట్లను కూడా ప్లాస్టిక్ నోట్లుగా మార్చడం జరుగుతుంది. ఈ ప్లాస్టిక్ నోట్లు చాలా మన్నికగా ఉంటాయని ఆర్‌బిఐ తెలిపింది. వాటి చెల్లుబాటు కాలం కూడా చాలా ఎక్కువ ఉంటుంది. ప్లాస్టిక్ నోట్లపై తలెత్తిన ప్రశ్నలకు ఇప్పుడు సమాధానాలు లభించాయి

**ప్లాస్టిక్ కరెన్సీ నోట్లను మడవవచ్చా?**

పాలిమర్ నోట్లు ప్లాస్టిక్‌లా కనిపించినప్పటికీ, అవి డెబిట్, క్రెడిట్ కార్డులంత బలంగా ఉండవు. ఈ నోట్లు చాలా పలుచగా ఉంటాయి. ఫలితంగా ఈ నోట్లను మడవడంలో ఎలాంటి ఇబ్బంది ఉండదు. ప్రస్తుతం కాగితపు నోట్లను డబ్బు సంచులలో లేదా జేబులలో ఎలాగైతే ఉంచుకుంటారో, అలాగే ప్లాస్టిక్ నోట్లను కూడా మడవవచ్చు. కాగితపు నోట్లకు, ప్లాస్టిక్ నోట్లకు మధ్య ఉండే అతిపెద్ద తేడా ఏమిటంటే, ప్లాస్టిక్ నోట్లను మడిచినప్పుడు వాటిపై ఎలాంటి గుర్తులు పడవు. మడత నుండి నోటును విప్పినప్పుడు, అది ముందులాగే ఉంటుంది.

**నోట్ల లెక్కింపు యంత్రాన్ని కూడా మార్చాలా?**

పాలిమర్ లేదా ప్లాస్టిక్ నోట్లు సాధారణ కాగితపు నోట్ల కంటే కొద్దిగా భిన్నంగా ఉంటాయి. అందువల్ల, ప్రస్తుత నోట్ల లెక్కింపు యంత్రాలు, నగదు నిర్వహణ యంత్రాలు, ఏటీఎంలను కూడా అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది.ప్లాస్టిక్ లేదా పాలిమర్ కరెన్సీ నోట్ల వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి?

ఈ నోట్లు కాగితపు నోట్ల కంటే చాలా మన్నికైనవి.

పాలిమర్ కరెన్సీ నోట్లు సాపేక్షంగా తక్కువ మురికిగా ఉంటాయి.

ఇది తడిసినా పాడవదు. లాగడం వల్ల చిరిగిపోయే ప్రమాదం తక్కువ.

# అమెరికా టారిఫ్‌లపై భారత్‌కు గుడ్‌న్యూస్..

భారత్-అమెరికా వాణిజ్య చర్చల ఫలితంగా భారతీయ ఉత్పత్తులపై అమెరికా ప్రతిపాదించిన 12.5% అదనపు సుంకాన్ని 10%కు తగ్గించింది. భారత్ చేసే ఎగుమతుల్లో 45% ఉత్పత్తులకు ఈ సుంకం వర్తించదని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం త్వరగా పూర్తయ్యే దిశగా చర్చలు కొనసాగుతున్నాయని తెలిపింది. భారత్-అమెరికా మధ్య కొనసాగుతున్న వాణిజ్య చర్చల ఫలితంగా భారతీయ ఉత్పత్తులపై విధించనున్న అదనపు సుంకాన్ని అమెరికా తగ్గించిందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ శనివారం వెల్లడించింది. అమెరికా ట్రేడ్ రిప్రజెంటేటివ్ తో జరిగిన సంప్రదింపుల కారణంగా మొదట ప్రతిపాదించిన 12.5 శాతం అదనపు సుంకాన్ని 10 శాతానికి తగ్గించినట్లు తెలిపింది. అలాగే భారత్-అమెరికా మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (Bilateral Trade Agreement -- BTA) త్వరగా పూర్తయ్యే దిశగా ఇరు దేశాలు కృషి చేస్తున్నాయని పేర్కొంది. అమెరికా ట్రేడ్ యాక్ట్-1974లోని సెక్షన్ 301 కింద భారత్ నుంచి దిగుమతి అయ్యే కొన్ని ఉత్పత్తులపై శుక్రవారం నుంచి అదనంగా 10 శాతం యాడ్ వలోరమ్ సుంకం విధించింది. జూన్ 2, 2026న ప్రకటించిన ముసాయిదాలో ఈ సుంకాన్ని 12.5 శాతంగా ప్రతిపాదించగా, భారత్ చేసిన చర్చలతో దాన్ని 10 శాతానికి తగ్గించినట్లు కేంద్రం వెల్లడించింది.ఖూ=తో విస్తృత చర్చలు ఈ నిర్ణయానికి ముందు భారత్, ఖూ= కార్యాలయంతో విస్తృత స్థాయిలో చర్చలు జరిపిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. లిఖితపూర్వక వివరణలు సమర్పించడమే కాకుండా, ప్రత్యక్ష సమావేశాలు, ప్రజా విచారణల్లో కూడా పాల్గొన్నట్లు వెల్లడించింది. ఈ నిరంతర ప్రయత్నాల ఫలితంగా అదనపు టారిఫ్‌లలో భారత్‌ను తక్కువ సుంకం విధించే వర్గంలో (Lower Tier) ఉంచారని, దీంతో కీలక ఎగుమతి రంగాలకు ఇతర దేశాలతో పోలిస్తే పోటీ ప్రయోజనం లభిస్తుందని పేర్కొంది.

**ఎందుకు ఈ సుంకాలు?**

బలవంతపు కార్మికుల(వెట్టిచాకిరి)తో తయారైన ఉత్పత్తుల దిగుమతులపై వివిధ దేశాలు అనుసరిస్తున్న విధానాలను పరిశీలించిన అనంతరం, భారత్ సహా 60 దేశాలపై ఖూ= ఈ తుది చర్యలు తీసుకుంది45% భారత ఎగుమతులకు ప్రభావం లేదు. అమెరికాకు భారత్ నుంచి ఎగుమతి అయ్యే పలు కీలక ఉత్పత్తులు ఈ అదనపు 10 శాతం సుంకం నుంచి మినహాయింపు పొందాయి. ముఖ్యంగా: జనరిక్ ఔషధాలు (Generic Pharmaceuticals), స్మార్ట్‌ఫోన్లు, ఇతర నిర్దిష్ట ఉత్పత్తులు. ఇవి అదనపు సుంకం పరిధిలోకి రావని కేంద్రం స్పష్టం చేసింది. అలాగే సెక్షన్ 232 కింద ఇప్పటికే ప్రత్యేక సుంకాలు అమల్లో ఉన్న స్టీల్, అల్యూమినియం, ఆటో పార్ట్స్ వంటి ఉత్పత్తులపై ఈ కొత్త 10 శాతం సుంకం వర్తించదని తెలిపింది. దీంతో అమెరికాకు భారత్ చేసే మొత్తం ఎగుమతుల్లో సుమారు 45 శాతం ఉత్పత్తులు అదనపు సుంకం పరిధికి బయటే ఉంటాయని పేర్కొంది.

**మిగిలిన ఎగుమతులపై కూడా భారత్‌కు ప్రయోజనం**

మిగిలిన 55 శాతం ఎగుమతులపై అదనపు సుంకం వర్తించినప్పటికీ, ఇతర ప్రభావిత దేశాలతో పోలిస్తే భారత్‌పై విధించిన టారిఫ్ భారం తక్కువగానే ఉందని వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

**వస్త్ర పరిశ్రమపై చర్చలు కొనసాగుతున్నాయి**

అమెరికా ప్రకటించిన తుది చర్యల్లో వస్త్ర రంగానికి సంబంధించిన ప్రత్యేక విధానం ఇంకా అమల్లోకి రాలేదని కేంద్రం తెలిపింది. అమెరికా పత్తి, ఫైబర్‌ను ఉపయోగించే బంగ్లాదేశ్, కంబోడియా, ఇండోనేషియా, మలేషియా వంటి దేశాలకు టారిఫ్ రేట్ కోటా (౧=ు) అమలు చేసే అవకాశంపై చర్చలు జరుగుతున్నాయని పేర్కొంది. ఈ అంశంపై కూడా భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చల్లో భాగంగా సంప్రదింపులు కొనసాగుతున్నాయని తెలిపింది.

## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో జరిగే మోసాలపై జాగ్రత్త : సీపీ సజ్జనార్

రూ.10 వేల ఈఎండీ చెల్లిస్తే ఇల్లు మంజూరు చేస్తామని, ప్రభుత్వం తరఫున మాట్లాడుతున్నామని చెబుతూ వచ్చే ఫోన్ కాల్స్‌ను ఏమాత్రం నమ్మొద్దని సూచించారు. "ఈ రోజే చివరి తేదీ", "వెంటనే డబ్బులు చెల్లించకపోతే అవకాశం కోల్పోతారు" అంటూ భయపెట్టి డబ్బులు వసూలు చేసే ప్రయత్నాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ పథకాల పేరుతో ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మోసగాళ్లు డబ్బులు దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని అప్రమత్తం చేశారు.

**మోసపోతే.. వెంటనే 1930కు ఫోన్ చేయండి..**

వాట్సాప్ ద్వారా వచ్చే అపరిచిత లింకులు, ాూాఖ ఫైళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ డౌన్‌లోడ్ చేయొద్దని సీపీ సూచించారు. ప్రభుత్వ పోర్టళ్ల పేరుతో నకిలీ వెబ్‌సైట్లు రూపొందించి ప్రజల వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను సేకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ూఅఎణవంఎ, ఎఖుఎఎఅవఫవతీ వంటి రిమోట్ యాక్సెస్ యాప్‌లను అపరిచితుల సూచన మేరకు ఇన్‌స్టాల్ చేయరాదని హెచ్చరించారు. రీఫండ్ పేరుతో ఎవరూ ఖూ× పిన్, ూూ లేదా బ్యాంక్ వివరాలు అడగరని స్పష్టం చేశారు. ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా వివరాలు, ూూలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, సమీప పోలీస్ స్టేషన్‌ను కూడా సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రైవేట్ కంపెనీలపై హెచ్‌ఆర్‌సీకి అధికారం లేదు

ప్రైవేట్ కంపెనీలు, వాటి ఉద్యోగులపై వచ్చే ఫిర్యాదులను విచారించే అధికారం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు (హెచ్‌ఆర్‌సీ) లేదని తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. హెచ్‌ఆర్‌సీ పరిధి కేవలం ప్రభుత్వ ఉద్యోగులు, వారి నిర్లక్ష్యానికి సంబంధించిన అంశాలకే పరిమితమని ఈ సందర్భంగా స్పష్టం చేసింది. వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పనిచేస్తున్న ఇద్దరు మహిళా ఉద్యోగులు, తమకు పనిప్రదేశంలో వేధింపులు ఎదురయ్యాయని ఆరోపిస్తూ హెచ్‌ఆర్‌సీని ఆశ్రయించారు. దీనిపై హెచ్‌ఆర్‌సీ జారీ చేసిన ఆదేశాలను సవాలు చేస్తూ సదరు సంస్థ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఉద్యోగ వివాదాలు, పనితీరు మదింపు వంటివి యజమాని, ఉద్యోగుల మధ్య ఉండే అంతర్గత వ్యవహారాలని ధర్మాసనం పేర్కొంది. ఇటువంటి సమస్యల పరిష్కారానికి ఇప్పటికే ప్రత్యేక చట్టపరమైన వేదికలు ఉన్నాయని తెలిపింది. ఆరోపణల తీవ్రతను బట్టి హెచ్‌ఆర్‌సీ తన అధికార పరిధిని విస్తరించుకోలేదని అభిప్రాయపడింది. ముఖ్యంగా పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల వంటి ఫిర్యాదులకు 'పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోష్ చట్టం)' సరైన మార్గమని ధర్మాసనం సూచించింది. బాధితులు ఆ చట్టం కింద ఏర్పాటైన అంతర్గత కమిటీలను ఆశ్రయించాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, హెచ్‌ఆర్‌సీ ముందు పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను కొట్టివేస్తూ, కంపెనీ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. అయితే, బాధితులు ఇతర చట్టాల ద్వారా న్యాయం పొందేందుకు స్వేచ్ఛ ఉందని తీర్పులో పేర్కొంది.

## మల్లన్న భక్తులకు అదిరిపోయే గుడ్‌న్యూస్..

హైదరాబాద్ నుంచి కొమురవెల్లి మల్లన్న చెంతకు చేరుకునేందుకు వీలుగా నూనత రైల్వే స్టేషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కొత్త రైల్వేస్టేషన్‌ను కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ప్రారంభించారుకొమురవెల్లి మల్లన్న ఆలయానికి మరో కొత్త శోభ వచ్చింది. రూ.6 కోట్ల వ్యయంతో కొమురవెల్లిలో నూతనంగా నిర్మించిన రైల్వేస్టేషన్‌ను కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ప్రారంభించారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్వయంగా మొదటి టికెట్ కొనుగోలు చేసి, తొలి ప్రయాణికుడిగా ట్రైన్ ఎక్కి గజ్వేల్ వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది చారిత్రాత్మక ఘట్టం అన్నారు. రెండేళ్లలోనే రైల్వే స్టేషన్ నిర్మాణం పూర్తి చేసుకుని.. ప్రారంభించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్‌ను మల్లన్న భక్తులకు అంకితం చేస్తున్నామన్నారు. హైదరాబాద్ నుంచి కొమరవెల్లికి వచ్చే భక్తులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని.. కేవలం రూ.25తోనే భక్తులు హైదరాబాద్ నుంచి కొమురవెల్లి ఆలయానికి చేరుకోవచ్చని తెలిపారుస్టేషన్ ప్రత్యేకతలు.. రూ.6 కోట్ల వ్యయంతో ఈ కొత్త రైల్వే స్టేషన్‌ను కేవలం రెండేళ్లలోనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. మనోహరాబాద్ -- కొత్తపల్లి నూతన రైల్వే లైన్‌లో, లఖుడారం -- దుద్దెడ స్టేషన్ల మధ్య ఈ హాల్ట్ స్టేషన్‌ను నిర్మించారు. ఈ రైల్వే స్టేషన్ కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయానికి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ప్రయాణికుల సౌకర్యార్థం స్టేషన్‌లో 450 మీటర్ల పొడవు, 10 మీటర్ల వెడల్పుతో హై-లెవెల్ ప్లాట్‌ఫారమ్, 5 ప్లాట్‌ఫారమ్ షెల్టర్లను ఏర్పాటు చేశారు. అలాగే స్టేషన్ గోడలపై మల్లన్న స్వామి ప్రాశస్త్యాన్ని, స్థానిక ప్రకృతి అందాలను తెలిపే సుందరమైన చిత్రాలు వేశారు.

## పేపర్ లీక్ వ్యవహారంపై ప్రధాని మోదీ సంచలన నిర్ణయం..

పేపర్‌లీక్ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ మరో వీడియో రిలీజ్ చేశారు. పరీక్షల నిర్వహణ వ్యవస్థలో పారదర్శకత, విశ్వసనీయత పెంచేందుకు ప్రముఖ సాంకేతిక నిపుణుడు, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నిలేకని నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసిందని ప్రధాని మోదీ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా రిలీజ్ చేసిన వీడియో పేర్కొన్నారు..పేపర్ లీక్ వ్యవహారంపై ప్రధాని మోదీ సంచలన నిర్ణయం.. మరో వీడియో రిలీజ్!

పేపర్‌లీక్ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ మరో వీడియో రిలీజ్ చేశారు. పరీక్షల నిర్వహణ వ్యవస్థలో పారదర్శకత, విశ్వసనీయత పెంచేందుకు ప్రముఖ సాంకేతిక నిపుణుడు, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నిలేకని నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసిందని ప్రధాని మోదీ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా రిలీజ్ చేసిన వీడియో పేర్కొన్నారు..విద్యార్థుల భవిష్యత్తు, పేపర్ లీకేజీల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు. పోటీ పరీక్షల్లో పారదర్శకత పెంపు, అక్రమాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ కీలక నిర్ణయం ప్రకటించారు. నందన్ నిలేకని ఆధ్వర్యంలో హైపవర్డ్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పరీక్షల నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావడంతో పాటు పేపర్ లీకేజీలను పూర్తిగా అరికట్టేలా సమగ్ర సంస్కరణలు చేపట్టనున్నట్లు ప్రధాని తెలిపారు.

# శశాంక్ జన్మదినం సందర్భంగా

**-తల సేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయం**

కామారెడ్డి , జులై 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలంలోని ఎల్పుగోండ గ్రామంలో బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు గంప శశాంక్ జన్మదినం సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయం రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్



బాలు మాట్లాడుతూ తల సేమియా వ్యాధి చిన్నారుల కు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం వారి జీవితాంతం అవసరమవుతుందని,వారి ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని అన్నారు. రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు పర్వ వెంకటరమణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొంబోతుల రాజగౌడ్,యువజన విభాగం అధ్యక్షుడు పులిమామిడి దేవరాజు,సర్పంచ్ విద్యా సాగర్,ఉప సర్పంచ్ రవి, సాయి రెడ్డి, అంకం బాలకిషన్, తోట రామ్మోహన్, రామ్మూర్తి, నర్సింలు, ప్రశాంత్ రెడ్డి, భూపతి,రంజిత్ గౌడ్ లో పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలు ఎవరైనా తలవంచక తప్పదు

**-సిపిఎం కామారెడ్డిజిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**

కామారెడ్డి ,జులై 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

22 మంది విద్యార్థుల దురదృష్టకర ఆత్మహత్యలకు దారితీసిన పేపర్ లీక్‌లపై జవాబుదారీతనం కోసం పోరాడి విజయం సాధించిన దేశంలోని విద్యార్థులకు, యువతకు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) సిపిఎం కామారెడ్డి జిల్లా కమిటీ అభినందనలు తెలిపింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వం ఉపయోగించిన లాఠీలు ఇతర అణచివేత చర్యలను సైతం ఎదుర్కొని, వివిధ వర్గాల ప్రజలు మరియు సంస్థల మద్దతుతో దేశ విద్యార్థులు, యువత ప్రదర్శించిన దృఢ సంకల్పం మరియు చేసిన త్యాగాల వల్లే ఈ విజయం సాధ్యమైంది. యువత చూపిన ధైర్యం మరియు పట్టుదల భారత



ప్రజాస్వామ్యానికి శుభసూచకం. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవి నుంచి వైదొలగడాన్ని మేము స్వాగతిస్తున్నప్పటికీ, పదేపదే జరుగుతున్న పేపర్ లీక్‌లకు ప్రధానంగా బాధ్యత వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలి. పరీక్షల వికేంద్రీకరణ జరగాలన్న తమ డిమాండ్‌ను సీపీఐ(ఎం) మరోసారి పునరుద్ఘాటిస్తోంది. వాణిజ్యీకరణ, కేంద్రీకరణ, మతతత్వాన్ని ప్రధానాంశాలుగా కలిగిన జాతీయ విద్యా విధానం, 2020ను కూడా రద్దు చేయాలి. ఈ చర్యలు తీసుకోనంత వరకు, ప్రశ్నపత్రాల లీకులు, వివక్షల గాథ కొనసాగుతూనే ఉంటుంది. తమ భవిష్యత్తుకు సంబంధించిన ఈ డిమాండ్లపై విద్యార్థులు, యువజన ఉద్యమాలు ప్రచారం చేసి, ఆందోళనలు కొనసాగిస్తాయని మేము ఆశిస్తున్నాము. కార్యక్రమంలో కొత్త నరసింహులు వెంకట్ గౌడ్ మోతిరామ్ ముధం అరుణ్ దొడ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో కుంజా సూర్య జన్మదిన వేడుకలు

మంగపేట, జులై 26 (తెలంగాణ పత్రిక ):

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్న, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ సూచనల మేరకు మంగపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బడిశా ఆదినారాయణ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో యువనేత కుంజా సూర్య భాయ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కస్తూర్బా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కుంజా సూర్య భాయ్ ప్రజలకు అందుబాటులో ఉంటూ యువతను విద్య, క్రీడల్లో ప్రోత్సహిస్తూ ప్రజాసేవలో



ముందుంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహరావు, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి



కాటబోయిన నర్సింహరావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు టీవీ హిదాయతుల్లా, కోడం బాలకృష్ణ, మసిరెడ్డి వెంకట్ రెడ్డి, కుర్సం రమేష్, నూతనకంటి రాజు, భూక్యా కుమార్, బసరికారి నాగార్జున, బిల్లటి నరేష్, మూగల చంటి, మండల యువజన కాంగ్రెస్ కమిటీ సభ్యులు, జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ నిర్వాసితులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**-జులై 30న జిల్లా అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం**

**-కలెక్టర్, ఐటిడిఎ పీఓ, ఇరిగేషన్ అధికారులతో నిర్వాసితుల సమస్యలపై చర్చ**

**-అశ్వరావుపేట ఎమ్మెల్యేను కలిసిన ఆదివాసీ నాయకులు, ప్రజాప్రతినిధులు**

తెలంగాణ పత్రిక దమ్మపేట జూలై 26

అశ్వరావుపేట: సీతారామ ప్రాజెక్ట్ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి, పంట కాలువల వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించడానికి తగిన న్యాయం చేస్తామని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ హామీ ఇచ్చారు. ఈ రోజు ఆదివాసీ నాయకుడు కారం శ్రీరాములు ఆధ్వర్యంలో 6 పంచాయతీల సర్పంచులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే ఆదినారాయణను కలిసి నిర్వాసితులు



ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, పంట కాలువల వల్ల పంట భూములకు జరుగుతున్న నష్టాలను వినతిపత్రం ద్వారా వివరించారు. జులై 30న పట్వారిగూడెంలో అధికారుల సమావేశం నిర్వాసితుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, ఈ నెల 30-07-2026న పట్వారిగూడెం కళ్యాణ మంటపంలో జిల్లా స్థాయి అధికారులతో ముఖాముఖీ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో: జిల్లా కలెక్టర్ ఈ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటిడిఎ(పీఓ) సీతారామ నీటిపారుదల (ఇరిగేషన్) ఉన్నతాధికారులు స్థానిక మండల స్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు. నిర్వాసితుల ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారికి తగిన పరిహారం మరియు న్యాయం జరిగేలా చూస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ సమావేశంలో స్థానిక సర్పంచులు కూరం అర్జున రావు, మోకళ్ళ గురుమూర్తి, వంక జానకి రాముడు, కొమరం సుశీల, మాజీ సర్పంచ్ కోరస సాగర్, చెలికానీ సూరిబాబు, తాటి రాములు, కొండ్రు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల కోసంరాస్తా రోకో నిర్వహించిన లబ్ధిదారులు

కామారెడ్డి , జులై 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బిల్లులు విడుదల చేయాలని కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం బస్వాపూర్ చౌరస్తాలో లబ్ధిదారు రాస్తారోకో నిర్వహించారు. బస్వాపూర్‌కు చెందిన వజ్రకండి మహాదేవి - లక్ష్మణ్ మాట్లాడుతూ.. తాను రోజు కూలీ చేసుకుని వడ్డీకి అప్పు తెచ్చి ఇల్లు కట్టుకున్నానని, స్లాబ్ ఎక్కువ వేశారని హౌసింగ్ ఏఈ ఇంటిని రిజెక్ట్ చేయడంతో బిల్లు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. బిల్లు డబ్బులు రాకపోతే అప్పులు ఎలా కడతాను. నాకు ఆత్మహత్యే దిక్కు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. గంటపాటు రహదారిపై రాళ్ళు, ముళ్ళకంపలు వేసి నిరసన తెలిపాడు. సమాచారం అందుకున్న ఎంపీఓ, సర్పంచ్, కార్యదర్శి వచ్చి నచ్చజెప్పడంతో రాస్తారోకో విరమించారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణ వ్యయం పెరగకుండా ఉండేందుకు



ప్రభుత్వం జూన్ 27న కొత్త జీవో ఇచ్చింది. దీని ప్రకారం ముందు వైపు 3 అడుగులు, మిగతా వైపులా 1 అడుగు మాత్రమే స్లాబ్ పొడిగింపు ఉండాలి. అంటే 400 చ.అ. ఇంటికి 500 చ.అ., 600 చ.అ. ఇంటికి 750 చ.అ. మించకూడదు. కానీ ఈ మార్పులపై అధికారులు సకాలంలో అవగాహన కల్పించక పోవడంతో జుక్కల్ మండలంలో పలువురు లబ్ధిదారులు పాత విధానంలోనే ఎక్కువ స్లాబ్ వేసుకున్నారు. దీంతో ఫోటో క్యాప్చర్ కాక బిల్లులు నిలిచిపోయాయి. ఇప్పటికే నిర్మాణాలు పూర్తిచేసిన ఇళ్లకు ప్రత్యేక వెసులుబాటు కల్పించి బిల్లులు విడుదల చేయాలని లబ్ధిదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నరూ.

# ప్రతి ఆదివారం ఘనంగా అంబేద్కర్ స్మరణ కార్యక్రమం



జగిత్యాల, జూలై 26 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ డిక్కి కన్వీనర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పి.ఆర్టి.యు అధ్యక్షుడు బి. ఆనంద రావు ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం భారత రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండ సంఘ సంస్కర్త గొప్ప ఆర్థిక వేత్త స్వతంత్ర భారతదేశ తొలి న్యాయ శాఖ మంత్రిగా దేశానికి అపూర్వ సేవలు అందించారని తెలిపారు. చిన్ననాటి నుంచే కుల వివక్షను ఎదుర్కొన్నప్పటికీ తన పట్టుదల కృషితో ఉన్నత విద్యను అభ్యసించి కొలంబియా విశ్వవిద్యాలయం లండన్‌లోని ప్రముఖ విద్యా సంస్థల్లో ఉన్నత విద్యను పూర్తి చేసి ప్రపంచ ప్రఖ్యాత ఆర్థిక వేత్తగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ముఖ్యంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు కు సంబంధించిన ఆర్థిక విధానాల రూప కల్పనలో ఆయన సిద్ధాంతాలు విశేష ప్రభావం చూపాయని అన్నారు. సమాజంలో ఐక్యత సోదరభావం పెంపొందాలని బహుజనులు రాజ్యాంగం పట్ల అవగాహన పెంపొందించుకుంటూ సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవయ్య ఆనంతుల కాంతారావు చిత్తారి ప్రభాకర్ ముద్దమళ్ళ ఆనంద్ బొల్లం ప్రభాకర్ రుద్ర మనోహర్ జూపాక సుదర్శన్ సంకె మహేష్ నర్ర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో భజన మండలి భక్తుల పూజలు



ముధోల్:26జూలై(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని మహాలక్ష్మి గల్లీకి చెందిన భజన మండలి సభ్యులు భక్తిశ్రద్ధలతో ఆలయాల్లో ఆదివారం పూజలను చేశారు. ఈ సందర్భంగా ద్వాదశీ పర్వదినాన్ని పురస్కరించుకొని భజన మండలి సభ్యులు ఊరేగింపుగా భజన వాయిద్యాలయ మధ్య సంస్కృతిక పాటలతో హనుమాన్,శివాలయా ల్లో చందనం,పూలమాలతో పూజలను చేశారు. ఈయేడు వర్షాలు సమృద్ధిగా పండి పాడి పంటలు పుష్కలంగా పండి ఊరు సుభిక్షంగా ఉండాలని మొక్కులను చెల్లించుకున్నారు.అనంతరం ఏకాదశి ఉపవాస దీక్షలను చేపట్టిన భక్తులు ఉపవాస దీక్షలను విరమించారు. ఈ కార్యక్రమంలో బయమొల్ల గంగాధర్, దప్కల్ గంగాధర్, డాంగె రుక్మాజీ పటేల్, సందురోల్ల మోహన్, పాచినోళ్ళ శంకర్, కానమొల్ల రవి, దప్కల్ బాలాజీ తోపాటు భక్తులు పాల్గొన్నారు.

# బిబిపేట చేనేత సంగం చైర్మన్ కు సన్మానం



కామారెడ్డి , జులై 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిబిపేట మండల చేనేత సహకార సంఘం చైర్మన్గా ఎన్నికైన రంగు శ్రీనివాసులు మాందాపూర్ లోని ఆయన నివాసంలో రాష్ట్ర వికలాంగుల సంఘం ఉపాధ్యక్షులు కాచాపూర్ నివాసి బైండ్ల భూపతి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు శ్రీనివాస్ యాదగిరిలు పాల్గొన్నారు.

## సర్ సర్వే పై అప్రమత్తంగా ఉండాలి

**-పార్టీ కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్**



కామారెడ్డి , జులై 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సర్ పై కామారెడ్డి నియోజకవర్గబిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు వచ్చేనెల 10 తేదీ వరకు అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సూచించారు. ఆదివారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో కామారెడ్డి మండల, మున్సిపాలిటీ కార్యకర్తల నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు అప్రమత్తంగా ఉంటూ అసలైన ఓటర్ల ఓటు హక్కును కాపాడాలని సూచించారు బిఎల్ఓ లు ఇచ్చిన దరఖాస్తు ఫారాలను పూర్తి చేసి అందజేసే విధంగా చూడాలన్నారు మూడో తేదీ వరకు పూర్తిచేసిన దరఖాస్తులను బిఎల్ఓ అందజేయాలన్నారు 10వ తేదీన లిస్టును పెట్టడం జరుగుతుందన్నారు లిస్టును చెక్ చేసి అర్హులైన వారి పేర్లు ఉన్నాయా లేవా చూడాలని అన్నారు ఈ సమావేశంలో కౌన్సిలర్ అరికెల ప్రభాకర్యాదవ్,హాపిజ్, లక్ష్మీనారాయణ లక్ష్మణ్ పార్టీ నాయకులు కాసర్ల స్వామి ప్రభాకర్ రెడ్డి బల్వంత్ రావు జెర్సీ నర్సింలు హనుమాన్లు కృష్ణాజి రావు శశికాంత్ పుల్లూరు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ

కామారెడ్డి, జూలై 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలోని 14వ వార్డులో నిర్వహించిన బోనాల పండుగ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి గడ్డం ఇందుప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికీ సుఖశాంతులు ఆయురారోగ్యాలు సమృద్ధి కలగాలని ప్రార్థించారు. అనంతరం గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించే ఇలాంటి పండుగలు మన సంస్కృతిని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ రామ్ శెట్టి హర్షిత కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.

## కౌలాస్ ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు



కామారెడ్డి, జూలై 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని కౌలాస్ ఎల్లమ్మ టెంపుల్లో కౌలాస్ గ్రామానికి చెందిన అడ్వకేట్ అనుప్ కుమార్ సింగ్ దొర కుమారుడు అన్మూల్ సింగ్ వివాహానంతరం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలోవారి ఆహ్వానం మేరకు జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యేతోట లక్ష్మీకాంతరావు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులుఏలే మల్లికార్జున్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పిట్లం మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఎస్ ఐ ఆర్ పై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే

కామారెడ్డి, జూలై 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని పిట్లం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమీక్ష సమావేశంలో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచనలు చేశారు.

## పద్మశాలి సేవా సంఘం అర్బన్ కాలనీ ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాల ఉత్సవం

జగిత్యాల ప్రతినిధి, జులై 26, (తెలంగాణ పత్రిక ):

జగిత్యాల పట్టణంలోని ఇందిరమ్మ అర్బన్ డబుల్ బెడ్రూమ్ కాలనీలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవం భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో బోనాలు ఎత్తుకుని అమ్మవారికి సమర్పించగా, డప్పు వాయిద్యాలు, మంగళహారతులు, ప్రత్యేక పూజలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లి ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమంలో





పద్మశాలి సేవా సంఘం సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఇదే విధంగా పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తూ సాంప్రదాయాలను, సంస్కృతిని భావితరాలకు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

## మేడ్చల్లో ఆక్రమణలపై ఉక్కుపాదం రైల్వే స్టేషన్ రోడ్డులో అక్రమ షెడ్ల కూల్చివేత

మేడ్చల్ జులై 26 తెలంగాణ పత్రిక

మేడ్చల్ పట్టణంలో ప్రజా రహదారుల ఆక్రమణలపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఉక్కుపాదం మోపారు. రైల్వే స్టేషన్ రోడ్డులో అనుమతులు లేకుండా రహదారి స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన అక్రమ రేకుల షెడ్లను టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ సీపీ ఆదేశాల మేరకు ఏసీపీ భాస్కర్, టీపీఎస్ సాయితేజ ఆధర్యంలో ఈ కూల్చివేతలు చేపట్టారు. జేసీబీ సాయంతో రహదారిని ఆక్రమించిన నిర్మాణాలను తొలగించి, ట్రాఫిక్కు ఆటంకం లేకుండా చర్యలు తీసుకున్నారు. పట్టణ ప్రాంతాల్లో రహదారుల ఆక్రమణలు రోజురోజుకు పెరుగుతుండటంతో ప్రజలకు





ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అక్రమ నిర్మాణాల తొలగింపుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు హెచ్చరిస్తూ, రహదారులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ముందస్తు అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని, పట్టణ ప్రణాళిక నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజా రహదారులను ఆక్రమణల నుంచి విముక్తం చేయడానికి ఇటువంటి చర్యలు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు. స్థానికులు కూడా ఈ చర్యలను స్వాగతిస్తూ, పట్టణంలో ఉన్న ఇతర ఆక్రమణలపైనా ఇదే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కామారెడ్డి జిల్లాలో కల్తీ కల్లు జోరు

**-కృత్రిమ కల్లులో విచ్చలవిడిగా ముడి పదార్థాల వినియోగం**

కామారెడ్డి ,జూలై 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోని పలు మండలాల్లోని గ్రామాలలో విచ్చలవిడిగా కల్తీకల్లు అమ్మకాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి కల్తీ కల్లు అరికట్టడంలో ఎక్సైజ్ అధికారులు విఫలమవుతున్నారు మామూళ్లకు పాల్పడి కల్లు ముసదారులకు వంద పాడుతున్నట్లు ఆరోపణ ఉన్నాయి. కామారెడ్డి జిల్లా కేంద్రంలో చుట్టూ దేవునిపల్లి కట్ట మైసమ్మ వ్యాసం పల్లి భవానిపేట పాల్వంచ మాచారెడ్డి రామారెడ్డి బిబిపేట బిక్కనూర్ పెద్ద మల్లారెడ్డి పంచాంగం సంగమేశ్వర్ అంబారిపేట గ్రామాలలోని కల్లు షాపులలో విచ్చలవిడిగా కల్తీకల్లు అమ్మకాలు కొనసాగుతున్న ఎక్సైజ్ అధికారులు నామాత్రంగా తనిఖీలు జరిపి వదిలేస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కల్లులో ఫ్లోరల్ హైడ్రేట్ యూరియా డైజోఫామ్ వంటి ప్రాంతాలతో కల్లులో కలుపుతారు లక్షలకు పడగెడుతున్నా రూ. 30 సంవత్సరాల కల్తీకల్లుకు అలవాటు పడిన ప్రజలకు కొందరు హైదరాబాద్ బొంబాయి గల్ఫ్ ఆంటీ పట్టణాలకు వెళ్లిన కల్లు కీళ్లకు కల్లు లభించక వింత ప్రవర్తనాలు వర్తిస్తునట్లు ఎన్నో సంఘటనలు చూస్తున్నాం ఎంతోమంది గర్బుదేశాలకు వెళ్లిన కల్తీకలు వీలు కల్లు లభించక ఆ ప్రభావం ఆయన శరీరం పడి పడి అక్కడ ఉండలేక తిరిగి స్వగ్రామానికి వచ్చి మళ్లీ కల్తీ



కల్లు తాగితే తప్ప మామూలు మంచిగా కాలేకపోతున్నారు ఇలాంటి ఎన్నో ఉదాహరణలు గ్రామ గ్రామాల్లో ఉన్నాయి. గత సంవత్సరం బాన్సువాడ నరసింహాబాద్ బీర్కూరు మండలాల్లో కల్తీ కల్లు తాడు సుమారు వందమందికి పైగా అస్వస్థతకు గురయ్యారు వారు తాగిన కల్లు మించి నిషేధిత ప్రార్ధాన్ని కలపడంతోనే అనారోగ్య సమస్య తలెత్తిందని అధికారులు తేల్చేశారు ఆ మేరకు అప్పట్లో ఆ ప్రాంతాల్లోని అన్ని కల్లు షాపులను ఖద్బందీగా కల్తీకల్లు అమ్మకుండా కట్టడి చేసి కొంతమేర చర్యలు తీసుకున్నారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా అధికారిక ఘనంగాల ప్రకారం 291 టిఎఫ్టి లైసెన్సులు, 64 గీత పారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నాయి. వీటిలో కొందరు టి ఎఫ్ టి లైసెన్స్ గార్లు కొన్ని సొసైటీలు తమకున్న పలు పలుకుబడి ఆధారంగా కల్తీకల్లును ఇస్తా తిరిగిన తయారుచేసి విక్రయిస్తున్నారు చెట్ల నుంచి కల్లు తీసి స్వచ్ఛమైన కల్లు అమ్మడం ఎప్పుడో మర్చిపోయారు జిల్లాలో మండలంలోని ఓ గ్రామంలో తరబడి కత్తి కల్లు తయారు చేయడం మన వైద్యగా మారింది కలు ్ల లేకుండానే మధుర తో పాటు ప్రమాదకరమైన రసాయనాలు కలుపుతూ కృత్రిమ కలుగు శ్రీకారం చుడుతున్నారు జిల్లావ్యాప్తంగా కొలతీకల్లు తయారీదారులు పేట్రేగిపోతున్నారు దీనికి ఆప్కారి శాఖలోని పలువుగా అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపణలు ఉన్నాయి కల్తీకల్లులో రంగు కోసం వైట్ పేస్ట్ రుచి కోసం ఈస్ట్ తీపి కోసం షార్ట్ క్రీమ్ నురగ కోసం పౌడర్ కుంకుడుకాయలు చక్కెర తదితర ప్రాంతాలు వాడుతుంటారు మత్తు కోసం ఆల్ఫా జూమ్ డైజో ఫోన్ వంటి ప్రాంతాలు కలుపుతూ బహిరంగంగా విక్రయిస్తున్నారు. ఒకసారి అధికారులకు నెల నెల మామూలు చెప్తున్నందునే ఎవరు ఏది గెలిపిన పట్టించుకున్న పాపాన లేదన్న ఆరోపణలు మూట కట్టుకుంటున్నారు. కల్తీ కల్లు తాగి వాహనాల నుండి పడి కాళ్లు చేతులు విరిగినవారు ఎప్పుడు ఏదో వచ్చేట జరుగుతూనే ఉంది దోమకొండ మండలంలో గొట్టుముక్కుల సంగమేశ్వర్ అంచనూర్ గ్రామాలలో తరచూ రోడ్డు ప్రమాదాలు కల్తీకల్లే పల్లె జరుగుతున్న సంఘటన లుఅందరికీ తెలిసిన విషయం జిల్లా వ్యాప్తంగా కల్తీకలను అరికట్టి ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత అధికారులు ప్రభుత్వంపై ఉందని విషయంలో శ్రద్ధ చూపాలని జోకులు కోరుతున్నారు.

# కార్గిల్ వీరులకు బీఆర్ఎస్వీ ఘన నివాళి

**-విజయ్ దివస్ సందర్భంగా అమర జవాన్ల త్యాగాలను స్మరించిన కంచర్ల రవి గౌడ్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 26, తెలంగాణ పత్రిక

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన అమర వీర జవాన్లకు బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఘనంగా నివాళులర్పించారు. కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి పుష్పాంజలి ఘటించి శ్రద్ధాంజలి అర్పించారు. ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ, 1999లో కార్గిల్ యుద్ధంలో భారత సైన్యం ప్రదర్శించిన అసాధారణ ధైర్యసాహసాలు, అంకితభావం, దేశభక్తి ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశ సమగ్రత, సార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమర జవాన్ల త్యాగాలను దేశం ఎన్నటికీ మరువదని పేర్కొన్నారు. భారత సైనికులు దేశ ప్రజల భద్రత కోసం సరిహద్దుల్లో నిరంతరం అప్రమత్తంగా సేవలందిస్తున్నారని, వారి సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. యువత అమర వీరుల త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధి, దేశ రక్షణ, సామాజిక బాధ్యత పట్ల




నిబద్ధతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్గిల్ విజయ్ దివస్ దేశభక్తిని, జాతీయ సమైక్యతను మరింత బలోపేతం చేసే సందర్భమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బక్కని వేణు యాదవ్, మల్యాల ప్రవీణ్, శివ, ధనికే రాజు, రాము, నరేష్ తదితర నాయకులు పాల్గొని అమర వీర జవాన్లకు నివాళులర్పించారు.

# దిష్టి కుంభం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**-వేములవాడలో ప్రత్యేక పూజలు.. సమాజ శ్రేయస్సు, రైతుల సుభిక్షం కోసం ప్రార్థనలు**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 26, తెలంగాణ పత్రిక



ఆషాఢ మాసం సందర్భంగా వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన సంప్రదాయ దిష్టి కుంభం కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, దిష్టి కుంభం కార్యక్రమం కేవలం ఒక ఆచారం మాత్రమే కాదని, సమాజమంతా సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలనే సంకల్పానికి ప్రతీక అని అన్నారు. రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని, అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా జీవించాలని కోరుకుంటూ నిర్వహించే గొప్ప సంప్రదాయం ఇదని పేర్కొన్నారు. సుమారు 55 సంవత్సరాల క్రితం వెంకమ్మ అనే మహిళ ప్రారంభించిన ఈ దిష్టి కుంభం కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం నిరంతరాయంగా కొనసాగించడం అభినందనీయమని కొనియాడారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సమాజ శ్రేయస్సు కోసం సామాజిక బాధ్యతలను నిర్వర్తించడం కూడా ప్రశంసనీయమని అన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ఇప్పటికే రూ. 150 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల్లో సుమారు 45 శాతం పూర్తయ్యాయని, రహదారి విస్తరణ, హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం వంటి పనులు వేగంగా సాగుతున్నాయని వివరించారు. ఆలయ అభివృద్ధికి అదనంగా అవసరమైన రూ. 99.40 కోట్ల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ నిధులతో ఆలయ ప్రాంగణాన్ని మరింత విస్తరించి, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు, సంబంధిత అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంత ప్రజలందరికీ ఎలాంటి అపశకునాలు, కీడు జరగకుండా దిష్టి తొలగి సర్వత్రా శుభం కలగాలని, మహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# యువత సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవాలి: విద్యార్థి నాయకుడు పెరుమాండ్ల సురేష్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 26, తెలంగాణ పత్రిక



విద్యార్థుల సమస్యలు, నిరుద్యోగం, పరీక్షల నిర్వహణలో పారదర్శకత వంటి అంశాలపై దేశవ్యాప్తంగా యువతలో చైతన్యం పెరుగుతోందని విద్యార్థి నాయకుడు పెరుమాండ్ల సురేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ, సోషల్ మీడియా వేదికగా ప్రారంభమైన యువత ఉద్యమాలు నేడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయని పేర్కొన్నారు. పరీక్షల పేపర్ లీకేజీలు, విద్యా వ్యవస్థలోని లోపాలు, నిరుద్యోగ సమస్యలపై యువత గళం విప్పడం ప్రజాస్వామ్యంలో సహజ పరిణామమని అన్నారు. యువత తమ హక్కుల కోసం రాజ్యాంగబద్ధంగా పోరాడే హక్కు కలిగి ఉందని, ప్రభుత్వాలు విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని కోరారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెరగాలని, పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఐక్యత దేశ భవిష్యత్తుకు బలమని పేర్కొన్న సురేష్, యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు స్పందించే బాధ్యత ప్రభుత్వాలపై ఉందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా యువత తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.

# బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 26, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు జన్మదిన సందర్భంగా చీర్లవంచే గ్రామానికి చెందిన కే. రాజిరెడ్డి, పి. పరశురాములు, బి. రాజు, రమేష్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వెన్నమనేని శ్రీధర్ రావు పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తున్న నాయకుడని కొనియాడారు. కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాసేవలో ఆయన మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో నిండి దీర్ఘాయుష్షుతో జీవించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని కోరుతూ మరోసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# తొలి ఏకాదశి సందర్భంగా వృద్ధాశ్రమంలో పండుగ వేడుకలు

**-వృద్ధులతో కలిసి పిండి వంటలు చేసి విందు భోజనం చేసిన యువచైతన్య దీపం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శేఖర్ సేనాపతి**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 26, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో తొలి ఏకాదశి సందర్భంగా యువచైతన్య దీపం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శేఖర్ సేనాపతి తన ఆశ్రమంలోని వృద్ధులతో కలిసి ఆధ్యాత్మిక వాతావరణంలో పండుగను ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో నివసిస్తున్న వృద్ధులతో కలిసి పిండి వంటలు తయారు చేయించి, వారికి ప్రత్యేక విందు భోజనం ఏర్పాటు చేసి, కుటుంబ సభ్యుల మాదిరిగా ఆప్యాయంగా గడిపారు. ఈ సందర్భంగా శేఖర్ సేనాపతి మాట్లాడుతూ, సమాజం దృష్టిలో ఇది ఒక ఆశ్రమం మాత్రమే అయినప్పటికీ, తన దృష్టిలో ఇక్కడ ఉన్న ప్రతి వృద్ధుడు తన సొంత కుటుంబ సభ్యుడేనని అన్నారు. జీవితంలో ఎన్నో కష్టాలు, బాధలు ఎదుర్కొని ఆశ్రయం కోసం వచ్చిన వారికి మిగిలిన జీవితాన్ని ఆనందంగా, ఆత్మీయంగా గడిపేలా చూడటం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. తన సొంత ఇంటినే ఆశ్రమంగా మార్చి దిక్కులేని వృద్ధులకు ఆశ్రయం కల్పించడం భగవంతుడు తనకు ఇచ్చిన వరంగా భావిస్తున్నానని అన్నారు. వారికి పోషకాహారం అందిస్తూ, ఆరోగ్యంగా, సంతోషంగా ఉండేలా చూసుకోవడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. మనిషి ఈ లోకాన్ని విడిచిపోతున్నప్పుడు సంపదను వెంట తీసుకెళ్లలేడని, కానీ చేసిన మంచి పనులు, సంపాదించిన పుణ్యం, సమాజంలో నిలిచే మంచి పేరు మాత్రమే శాశ్వతంగా మిగులుతాయని శేఖర్ సేనాపతి అన్నారు. సాటి మనుషులకు, ముఖ్యంగా దిక్కులేని వృద్ధులకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తొలి ఏకాదశి వేడుకల్లో ఆశ్రమంలోని వృద్ధులు ఆనందంగా పాల్గొని శేఖర్ సేనాపతి సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో యువచైతన్య దీపం ఫౌండేషన్ సభ్యులు, సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దోమకొండలో ఘనంగా భూ లక్ష్మమ్మ కు బోనాలు సమర్పణ



కామారెడ్డి , జులై 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని శివరాం మందిర్ ఆలయం వెనుక భాగం నగల మహా లక్ష్మమ్మ భూ లక్ష్మమ్మ దేవతలకు ఆదివారం గ్రామస్తులు వైభవంగా బోనాలను సమర్పించారు. భక్తులు ప్రాప్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అలంకరించిన బోనాలను ఉదయం నుండి సాయంత్రం వరకు అమ్మవారికి సమర్పించారు కార్యక్రమాలలో మాజీ జెడ్పీటిసి తిరుమల గౌడ్ కాంగ్రెస్ నాయకులు రాజేందర్ మల్లేశం లతోపాటు గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామస్థాయి నుంచి ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేయాలి

**-మందకృష్ణ మాదిగ**



కామారెడ్డి ,జూలై 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గ్రామస్థాయి నుంచి కొత్త కమిటీలను ఏర్పాటు చేసి ఎమ్మార్పీఎస్‌ను మరింత బలోపేతం చేయాలని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లో కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన కర్రోల రాజు మర్యాదపూర్వకంగా మందకృష్ణ మాదిగను కలిశారు. ఇటీవల వార్డు సభ్యుడిగా ఎన్నికైన కర్రోల రాజును ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి ఎమ్మార్పీఎస్‌ను పటిష్టం చేసేందుకు కొత్త కమిటీల ఏర్పాటు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా యువతను చైతన్యపరుస్తూ ఉద్యమంలో భాగస్వాములను చేయాల్సిన బాధ్యత యువ నాయకులపై ఉందని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, హక్కుల సాధన కోసం ఎమ్మార్పీఎస్‌ను మరింత బలోపేతం చేసే దిశగా గ్రామస్థాయి నుంచి కార్యాచరణ చేపట్టాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

# బిజెపి కార్మిక విభాగం కామారెడ్డి జిల్లా కన్వీనర్ గా నాయిని మైపాల్ యాదవ్ నియామకం



కామారెడ్డి, జూలై 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్మిక విభాగం కామారెడ్డి జిల్లా కన్వీనర్‌గా నాయని మహిపాల్ యాదవ్ ని నియమించినట్లు కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు అందే శ్రీనివాస్ తెలిపారు. పార్టీ పట్ల నిబద్ధత, సేవా దృక్పథం, కార్మికుల సంక్షేమం కోసం పనిచేసే తత్వాన్ని గుర్తించి ఆయనకు ఈ బాధ్యతలను అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కన్వీనర్‌గా నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు కి కామారెడ్డి ఎమ్మెల్యేకాటిపల్లి వెంకటరమణ రెడ్డి కి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి రాంరెడ్డి కి పైడి ఎల్లారెడ్డి కి అలాగే బాణాల లక్ష్మరెడ్డి కి నాపై నమ్మకం ఉంచి భారతీయ జనతా పార్టీ కార్మిక విభాగం కామారెడ్డి జిల్లా కన్వీనర్ గా నన్ను నియమించినందుకు కృతజ్ఞతలు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్


# ఘనంగా పోచమ్మ బోనాలు

ఇల్లంతకుంట, జూలై 27 తెలంగాణ పత్రిక




ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఆదివారం మహారాజ్ ల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు.డప్పు చప్పుళ్లతో, మహిళలు బోనాలు ఎత్తుకొని పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని మహిళలు ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కాసుపాక కొమురయ్య, కాసుపాక దుర్గయ్య, కాసుపాక శంకర్, కాసుపాక రాజు, కాసుపాక సురేష్, కిషన్, మనీ, ప్రశాంత్, శ్రీను, దుర్గయ్య, బాబు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ స్థాయి కార్యకర్తలతోనే పార్టీ బలోపేతం

-కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల గంగారెడ్డి



ముధోల్:26జూలై(తెలంగాణ పత్రిక)


బూత్ లెవెల్ స్థాయి కార్యకర్తలతోనే కాంగ్రెస్ పార్టీ పార్టీ బలోపేతమవుతుందని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ రావుల గంగారెడ్డి అన్నారు. ఆదివారం ముధోల్ మండల కేంద్రంలో బూత్ లెవెల్ ఏజెంట్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా, కొత్త ఓటర్ల నమోదు, బూత్ సాయి కార్యచరణ పై ముఖ్యంగా చర్చించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి ఏజెంట్లే కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అష్ట సర్పంచ్ రావుల శ్రీనివాస్, నాయకులు పతంగి కిషన్, ప్రేమ్ నాథ్ రెడ్డి, అజీజ్, నజీమ్ హైమద్, పల్లె నాగేష్,ఎన్ ఎస్ యూ ఐ నాయకులు శశి కుమార్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# విఠల విఠల నామస్మరణతో మారుమోగిన జౌలా(కే)

-పల్లకి ఊరేగింపుతో ఆధ్యాత్మిక శోభ



తానూర్:26జూలై(తెలంగాణ పత్రిక)




మండలంలోని జౌలా(కే) గ్రామంలో విఠలేశ్వరుని ఆలయంలో ఆషాడ మాసం తొలి ఏకాదశి సందర్భంగా ఆదివారం పల్లకి సేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. పుష్పాల తో సుందరంగా అలంకరించి "విఠల-ుక్మాబాయి"కొలువుదిర్చి,వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయం ప్రాంగణం నుంచి వీధుల గుండా ఊరేగించారు. పల్లకి సేవను తిలికించేందుకు భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈరేశ్, వార్కారి భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో మహిళ మృతి

-ఒకరికి తీవ్ర గాయాలు

ముధోల్:26జూలై(తెలంగాణ పత్రిక)



పిడుగుపాటుతో మహిళ మృతి చెందిగా.. మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన ముధోల్ మండలంలోని గన్నోర గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాలిలా గ్రామానికి చెందిన రుక్మ, అప్పల నర్మద ఇద్దరు మహిళలు పత్తి చేనులో కలుపు తీస్తున్నారు. ఈ క్రమంలో మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది.దీంతో చెట్టు కిందకు వెళ్లగా ఒకేసారి పిడుగు పడడంతో అప్పాల నర్మద (45) అక్కడికక్కడే మృతి చెందిందగా.. రుక్మాకు తీవ్ర గాయాలయ్యాయి. అదృష్టవశాత్తు రుక్మ ప్రమాదం నుండి బయట పడింది. దీంతో గమనించిన స్థానిక రైతులు 108 అంబులెన్స్ కు సమాచారం అందజేశారు. వెంటనే అంబులెన్స్ సంఘటన స్థలానికి చేరుకొని గాయాల పాలైన రుక్మను 108 సిబ్బంది భీమ్ రావు, శేఖర్ ప్రథమ చికిత్సను అందజేసి బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# మేడ్చల్ డిపోలో భక్తిశ్రద్ధలతో ఆషాడ మాస బోనాల మహోత్సవం

జులై 26 మేడ్చల్ తెలంగాణ పత్రిక

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాడ మాస బోనాల మహోత్సవాన్ని మేడ్చల్ డిపో గ్యారేజ్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ వేడుకలో డిపో అధికారులు, ఉద్యోగులు, డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంప్రదాయ వేషధారణలో మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి



నైవేద్యాలు సమర్పించారు. అనంతరం భక్తులు ప్రత్యేక హారతులు ఇచ్చి రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, సమృద్ధి కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా డిపో అధికారులు మాట్లాడుతూ, ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా ఉద్యోగులందరి భాగస్వామ్యంతో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో సంస్థ అభివృద్ధి చెందాలని, ఉద్యోగులందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ బోనాల మహోత్సవం మేడ్చల్ డిపోలో భక్తి, ఐకమత్యం, సంప్రదాయాల పరిరక్షణకు నిదర్శనంగా నిలిచింది.

# ధన్వంతరి అవార్డును అందుకున్న డా. అనిల్ కుమార్ జాదవ్

-వైద్య సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం

ముధోల్:26జూలై(తెలంగాణ పత్రిక)

వైద్యరంగంలో ప్రజలకు నాణ్యమైన సేవలను అందించినందుకు కేంద్ర ప్రభుత్వం గుర్తించి బైంసా పట్టణంలోని జిడిఆర్ ప్రముఖ ఆసుపత్రి పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ కు ధన్వంతరి అవార్డును అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్ పట్టణంలోని కేఎం ఐటిలో బీజేపీ మెడికల్ సెల్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ హెల్త్ కేర్ పాలసీ, ధన్వంతరి ఎక్స్ లెన్స్ అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవార్డుల మహోత్సవంలో సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రజా ఆరోగ్యానికి ప్రాధాన్యతను ఇస్తు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా బైంసా పట్టణానికి చెందిన ప్రముఖ ఆసుపత్రి జి.డి.ఆర్, (ముధోల్ ఆసుపత్రి సూపర్డెంట్) అనిల్ కుమార్ జాదవ్ కు తెలంగాణ రాష్ట్ర వైద్య విభాగం నుండి ధన్వంతరి అవార్డును అందజేశారు. దీంతో పలువురు మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్యం, మందుల పంపిణీ, ఆరోగ్యశ్రీ ద్వారా వేలాది మందికి ప్రాణదానం, మానవత్వంతో చేస్తున్న ఆయన సేవలను గుర్తించి అవార్డును అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాం చంద్రావు, సీనియర్ నాయకులు మురళీధర్ రావు, ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తోపాటు పలువురు వైద్యులు, నాయకులు పాల్గొన్నారు. దీంతో నియోజకవర్గం లోని డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ అవార్డును అందుకోవడం పట్ల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# క్షేత్రస్థాయి ప్రజా పోరాటాల తోనే కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం

-మోడీ ప్రభుత్వ మెడలు వంచిన యువత పోరాటం.

-సిపియం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 26

క్షేత్రస్థాయి పోరాటాలు నిర్మించి ప్రజా సమస్యల పరిష్కారంలో కృషి చేసినప్పుడే కమ్యూనిస్టు పార్టీ బలపడుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ తెలిపారు. స్థానిక మంచి కంటి భవన్లో సిపిఎం రెండవ రోజు రాజకీయ శిక్షణ తరగతుల్లో భాగంగా పార్టీ నిర్మాణం క్లాస్ బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కష్టాలు వస్తే కమ్యూనిస్టులు గుర్తుకు రావాలని ఎన్నికలు ఓట్లు సీట్లతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్మించినప్పుడు మాత్రమే కమ్యూనిస్టు పార్టీ విస్తరణ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. దేశంలో గత నెల రోజులుగా ఈ దేశ విద్యార్థులు యువత సాధించిన మహత్తర పోరాటం మోడీ ప్రభుత్వం మెడలు వంచిందని భవిష్యత్తు పోరాటాలకు ఈ పోరాటం స్ఫూర్తిదాయకమని ఆయన తెలిపారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న పోరాటానికి అనేకమంది మోడీ ప్రభుత్వ అనుకూలమైన వ్యక్తులు కార్పొరేట్ మీడియా పోరాటాన్ని వక్ర భాష్యాలు చెప్పి పక్కదారి పట్టించే ప్రయత్నం చేసినప్పటికీ అంతిమంగా విద్యార్థుల పోరాటమే విజయం సాధించిందని తెలిపారు. విద్యార్థులు పట్టుదలతో ప్రారంభించిన ఏ పోరాటం విఫలం కాలేదని అది చరిత్ర రోజు రుజువు చేసిందని




ప్రస్తుతం మన దేశంలో అదే జరిగిందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మాటలతో కాలం తీస్తుంది తప్ప ఇచ్చిన వాగ్దానాల అమలుకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు కుప్పలు తెప్పలుగా పేరుకు పోతున్నాయని ఈ సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరుబాట కార్యక్రమానికి శ్రీకారం చుడుతుందని క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమరసిల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు పెద్ద పెద్ద వాగ్దానాలు ఇచ్చిన ప్రభుత్వం వాటి అమలు కోసం నిర్దిష్టంగా ఎటువంటి బడ్జెట్ కేటాయింపులు కేటాయించడం లేదని ఆ హామీలన్నీ నీటి మీద రాతలు గానే మిగిలిపోతున్నాయని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పెన్షన్లు ఇతర ప్రభుత్వ స్కీముల ఎంపికలో రాజకీయ వివక్షత కొనసాగుతుందని అసలైన లబ్ధిదారులకు నిరుపేదలకు క్షేత్రస్థాయిలో తీవ్రమైన అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యారంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో



పార్టీ శ్రేణులు మొత్తం ప్రభుత్వ రంగానికి సంబంధించిన అన్ని రకాల విద్యాసంస్థల సందర్శించి సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.రేషన్ షాపుల ద్వారా పద్నాలుగు రకాల నిత్యవసర సరుకులను ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు. నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ముందుండాలని ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందే విధంగా మధ్య దళారులకు అవకాశం లేకుండా పోరాటాలు చేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ కార్యదర్శి వర్గ సభ్యులు నందిపాటి రమేష్ టౌన్ కమిటీ సభ్యులు ఆవుల శ్రీరాములు ఆలేటి శ్రీనివాస్ జయశ్రీ నాగకృష్ణ నాయకులు కేహెచ్ ప్రసాద్ ఎంఎస్ ప్రకాష్ రాజారావు ఎం శ్రీను వై వెంకటేశ్వరరావు ఎన్ఎస్ రాజు రజిత గిరి శివ దుర్గమ్మ బాలకృష్ణ రాములు రఘు నరసింహారావు నసూర్ నాగదుర్గ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ--ఉద్యోగ--విద్యారంగ సమస్యల పరిష్కారానికి వినతి

-గవర్నర్‌ను ఆశ్రయించిన ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

-నంగునూరు, జూలై 26(తెలంగాణ పత్రిక):

రాష్ట్రంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గవర్నర్ శివ ప్రతాప్ శుక్లను కలిసి వినతిపత్రం సమర్పించారు. వేతన సవరణల నుంచి పెన్షన్ సమస్యల వరకు, పాఠశాలల గ్రాంట్ల నుంచి గురుకులాల పని వేళల వరకు అనేక అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ఉద్యోగ, విద్యారంగాల్లో నెలకొన్న పరిస్థితులను వివరించిన ఆయన, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన సూచనలు చేయాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పీఆర్సీని వెంటనే ప్రకటించి 51 శాతం ఫిట్‌మెంట్ అమలు చేయాలని కోరిన మల్క కొమరయ్య, ఈ-కుబేర్ ద్వారా పెండింగ్ బిల్లులు, ఆరు డీఏలు, పెన్షన్ బకాయిలను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సమగ్ర శిక్ష అభియాన్, కేజీబీవీ సిబ్బందికి 29 రోజుల సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలు చెల్లించాలని,



మోడల్ స్కూల్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. విద్యాశాఖలో జీవో-190ను అమలు చేయడంతో పాటు సీపీఎస్‌ను రద్దు చేసి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని సూచించారు. గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, ఎయిడెడ్ విద్యాసంస్థల ఉపాధ్యాయుల సమస్యలను ప్రత్యేకంగా పరిష్కరించాలని కోరారు. హెల్త్ ట్రస్ట్‌ను పూర్తిస్థాయిలో అమలు చేసి ఉద్యోగుల హెల్త్ కార్డులను అన్ని గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో అమలు చేయాలని, ప్రభుత్వ



పాఠశాలలకు జూలైలోపే గ్రాంట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలకు వార్షిక క్యాలెండర్ ప్రకటించాలని, ప్రత్యేక టెట్‌లో ఎయిడెడ్ ఉపాధ్యాయులకు 40 శాతం అర్హతతో అవకాశం కల్పించాలని కోరారు. అన్ని గురుకులాల్లో ఒకే విధమైన పని వేళలు అమలు చేయాలని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థ బలోపేతం, ఉద్యోగుల సంక్షేమం కోసం ఈ అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మల్క కొమరయ్య అభిప్రాయపడ్డారు.

# అహంకారం ఓడింది.. యువతరం గెలిచింది

**-నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి**

**నంగునూరు, జూలై 26(తెలంగాణ పత్రిక):** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ యువత, విద్యార్థి లోకానికి దక్కిన విజయమని టీపీసీసీ కార్యదర్శి, మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యం నిలిచిందని చెప్పారు. అహంకారం ఓడిపోయిందని వ్యాఖ్యానించారు. విద్యార్థి శక్తిని తక్కువగా అంచనా వేస్తే అధికారం ఎంత పెద్దదైనా కుప్పకూలాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలపై యువత ఇచ్చిన తొలి రాజకీయ తీర్పుగా ఈ పరిణామాన్ని అభివర్ణించారు. విద్యార్థుల



ఉద్యమం, కాంగ్రెస్ పార్టీ పోరాటం, ముఖ్యంగా ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై నిరంతరం తెచ్చిన ఒత్తిడి ఫలితంగానే కేంద్రం వెనక్కి తగ్గాల్సి వచ్చిందని అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి దక్కిన గొప్ప విజయమని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వచ్చిన మార్పుగా పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే నేతల పదవులు పోతాయని, ప్రభుత్వాలు మారుతాయని హెచ్చరించారు. దేశ యువతను మోసం చేసే ప్రతి నిర్ణయానికి అంతిమ తీర్పు ప్రజలదేనని స్పష్టం చేశారు. విద్యార్థులు, యువత భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని దేవులపల్లి యాదగిరి తెలిపారు. ప్రజల హక్కుల పరిరక్షణ, విద్యార్థుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. నంగునూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, పాలమాకుల పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ గంగుల రవి తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభం

**-ఉత్సాహంగా పాల్గొన్న నంగునూరు మండలం బీజేపీ నాయకులు**

**-ఈ ప్రాంత అభివృద్ధికి నూతన ద్వారం అని సంతోషం**

**నంగునూరు, జూలై 26(తెలంగాణ పత్రిక):** తెలంగాణలో రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరో మైలురాయిగా నిలిచిన సిద్దిపేట జిల్లా కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నంగునూరు మండల భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న రైల్వే విస్తరణ పనులు తెలంగాణ అభివృద్ధికి కీలకంగా మారుతున్నాయని వారు పేర్కొన్నారు. కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన నేపథ్యంలో రైల్వే స్టేషన్ అందుబాటులోకి రావడం భక్తులకు ఎంతో



సౌకర్యంగా ఉంటుందని నాయకులు తెలిపారు. ముఖ్యంగా జాతర సమయాల్లో లక్షలాది మంది భక్తులు సులభంగా ప్రయాణించే అవకాశం కలుగుతుందని చెప్పారు. రైల్వే స్టేషన్ ప్రారంభంతో కొమురవెల్లి పరిసర ప్రాంతాల్లో వాణిజ్య, పర్యాటక రంగాలకు కొత్త అవకాశాలు ఏర్పడతాయని చెప్పారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కేంద్ర ప్రభుత్వం రవాణా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను తీసుకురావడంలో భారతీయ జనతా పార్టీ నిరంతరం కృషి చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రారంభోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రైల్వే స్టేషన్ ప్రారంభించి రైలులో గజ్వేల్ వరకు ప్రయాణించారు. మంత్రి వెంట మెదక్ పార్లమెంటు సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి రైలులో ప్రయాణించారు.

# గాజుల అలంకరణలో వన దుర్గమ్మ

**-ఆషాడ మాసం.. ఏడుపాయల్లో భక్తజన సందోహం**

**-రంగురంగుల గాజుల అలంకరణలో శోభయామానంగా దర్శనమిచ్చిన అమ్మవారు**

**-దప్పు చప్పుళ్ళు, నేల తాళాలతో బోనాలు, ఒడి బియ్యం సమర్పణ**

**పాపన్నపేట, జూలై 26:(తెలంగాణ పత్రిక)** దేశంలోనే రెండో వన దుర్గామాత ఆలయం.. మంజీరా నది ఏడుపాయలుగా చీలి ప్రవహిస్తున్న ప్రాంతం.. జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం.. ఆధ్యాత్మిక వాతావరణం, ఆలయం చుట్టూ పచ్చని చెట్లు, బండ రాళ్లు, గలగల పారే గంగమ్మ పరవళ్ళు.. ప్రకృతి ఒడిలో సేద తీరుతున్నామనిపించే అనుభూతి.. ఇది పాపన్నపేట మండలం ఏడుపాయల వన దుర్గ మాత క్షేత్రం సొంతం. ఆషాడ మాసం రెండవ ఆదివారం



పురస్కరించుకొని వన దుర్గామాతను వివిధ రంగుల గాజుల అలంకరణలో విశేషంగా అలంకరించారు. వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రంగుల గాజులతో అమ్మవారిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాజుల అలంకరణలో అమ్మవారు శోభయామానంగా భక్తుల కు దర్శనమిచ్చారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి తరలి వచ్చిన భక్తులతో ఏడుపాయల క్షేత్రం కిక్కిరిసిపోయింది. ముందుగా భక్తులు మంజీరా నది పాయలో చెక్ డ్యామ్ లో పుణ్య స్నానాలు ఆచరించి వన దుర్గాదేవి దర్శనం చేసుకున్నారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చెప్పుళ్ళు, మేళ తాళాలతో బోనాలు, ఒడి బియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తల నీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. మమ్మేలు మాయమ్మ ఏడుపాయల వన దుర్గమ్మ.. అంటూ భక్తులు వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు. భక్తులు ఆలయ పరిసరాల్లోని షెడ్లు, పచ్చని చెట్ల కింద భోజనాలు చేసి ఇళ్లకు తిరుగు పయనమయ్యారు.

## జన్మదినం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో మొక్క నాటిన బీఆర్ఎస్ యువ నాయకుడు మల్లరపు చెందు

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 26, తెలంగాణ పత్రిక** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు మల్లరపు చెందు తన జన్మదినాన్ని పురస్కరించుకుని మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి తమ వ్యవసాయ క్షేత్రంలో మొక్క నాటారు. ఈ సందర్భంగా మల్లరపు చెందు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,



భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. జన్మదిన వేడుకలను ప్రకృతికి మేలు చేసే విధంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అలవాల రాజయ్య, జాగిరి రామస్వామి, గడ్డం రమేష్, ప్రశాంత్, దుబ్బాక మేధాంశ్, కన్నం జశ్వంత్, ఆదిత్య, వర్షిత్, గణేష్, సిద్ధు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సభ్యుడు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణ మేర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు

**జగిత్యాల జూలై 26 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి** జగిత్యాల పట్టణ మేర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్, జగిత్యాల నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ బోగ శ్రావణి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సమృద్ధి కలగాలని ప్రార్థించారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొంటూ, ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో మేర సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి కార్యవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు.



## అంచనూర్ సర్పంచ్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గంప



**కామారెడ్డి , జూలై 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంచనూర్ సర్పంచ్ జనగామ నరేష్ కి గత 25 రోజుల క్రితం యాక్సిడెంట్ అయినందున మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పరామర్శించడానికి రావడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బి ఆర్ ఎస్ పార్టీ పందిరి సంజీవ్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు మెట్టు నారా గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచాల శేఖర్ మాజీ ముత్యంపేట్ సింగిల్ విండో చైర్మన్ తిరుపతి గౌడ్ నాయకులు గరిగంటి మల్లేష్ ఎంగని రాజయ్య గజం రాజేందర్ భీమరి సిద్ధ రాములు పులబోయిన రవి కందుకూరి శ్రావణ్ జీడి మహేష్ కందుకూరి లింగం బురాని శ్రీనివాస్ కొమ్మ శేఖర్ మండల్ మహిళ అధ్యక్షురాలు సునీత రెడ్డి పందిరి బాలమణి షేక్ మునెమ్మ మాజీ వార్డ్ నెంబర్ పోతుగంటి రాజమణి సర్పంచులు వెన్నెల భాను సిద్ధ రాములు చింతామణి సర్పంచ్ సిద్ధ రాములు అంబరిపేట సర్పంచ్ కవిత అనిల్ ఉప సర్పంచులు బొమ్మర శ్రీనివాస్ మహేందర్ గౌడ్ స్వామి ముత్యంపేట్ పార్టీ అధ్యక్షులు మధు కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శాకాంబరి అవతారంలో అమ్మవారు

**ఇల్లంతకుంట, జూలై 24 తెలంగాణ పత్రిక** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గంగాధర క్షేత్రంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ప్రత్యేక వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని శాకాంబరి అవతారంలో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వివిధ రకాల కూరగాయలు, పండ్లతో అమ్మవారి అలంకరణ భక్తిశ్రద్ధలతో చేపట్టారు. పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు, ప్రముఖ పురోహితులు మూగు నాగరాజు శర్మ, నర్సయ్య పంతులు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన విశ్వహిందూ పరిషత్ ప్రాంత సమావేశాలు




**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 26, తెలంగాణ పత్రిక** వేములవాడలో మూడు రోజుల పాటు నిర్వహించిన విశ్వహిందూ పరిషత్ ప్రాంత సమావేశాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. చివరి రోజు కార్యకర్తలు దక్షిణ కాశీగాప్రసిద్ధిచెందినశ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానా నికి నగర సంకీర్తననిర్వహిస్తూస్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో విశ్వహిందూ పరిషత్ జాతీయ సంయుక్త కార్యదర్శి కోటేశ్వర శర్మ మాట్లాడుతూ భారతీయ కుటుంబ వ్యవస్థ,నైతికవిలువలను పరిరక్షించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. యువతలోసంస్కారాలుపెంపొందించాలనిపిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల , ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా ఇనుగంటి మధుసూదన్ జిల్లా కార్యదర్శిగా గడప కిషోర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులుగా నాగులరాములుగౌడ్ నుప్రకటించారు.కార్యక్రమంలో క్షేత్ర ప్రముఖులు గుమ్మల సత్యం, రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి, రాష్ట్ర కార్యదర్శిలక్ష్మీనారాయణ, విభాగ కార్యదర్శి రవీందర్, పట్టణ అధ్యక్షులు పల్లె శ్యాంసుందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి గుండోజి గోపాల్, ఉపాధ్యక్షులు చేకూర్తి నవీన్ , తోట అజయ్ ఉడుతల బాలు, చందన రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్



## ఎన్‌హెచ్-44 ఫ్లైఓవర్ పనులు వెంటనేప్రారంభించాలి

### ఎంపీ ఈటల రాజేందర్‌కు బీఆర్ఎస్ నేతల వినతి



జూలై 26 మేడ్చల్ తెలంగాణ పత్రిక

మేడ్చల్ పట్టణంలోని జాతీయ రహదారి (ఎన్‌హెచ్-44)పై నిలిచిపోయిన ఫ్లైఓవర్ నిర్మాణ పనులను వెంటనే పునఃప్రారంభించాలని కోరుతూ మేడ్చల్ బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ ఉమా నాగరాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో మేడ్చల్ చెక్‌పోస్ట్ నుంచి అత్వెల్లి వరకు జాతీయ రహదారి పూర్తిగా గుంతలమయంగా మారిందని, దెబ్బతిన్న రహదారి కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రోడ్డు అధ్వాన్న స్థితి కారణంగా ఇప్పటికే అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, నిలిచిపోయిన ఎన్‌హెచ్-44 ఫ్లైఓవర్ పనులను తక్షణమే పునఃప్రారంభించి, మేడ్చల్ చెక్‌పోస్ట్ నుంచి అత్వెల్లి వరకు కొత్త రహదారిని నిర్మించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఎంపీని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగరాజు ముదిరాజ్, లాయక్ అలీ, బాలరాజ్ ముదిరాజ్, బాల మల్లేష్ యాదవ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

-జిల్లా కలెక్టర్ అంకిత్.




భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 26

జులై 27వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## పూసల సంఘం ఆధ్వర్యంలో మహంకాలమ్మ బోనాలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 26

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారం రోజున పూసల సంఘం ఆధ్వర్యంలో మహంకాళి అమ్మకు ఘనంగా బోనాలు సమర్పించారు. ఆషాడ మాసం సందర్భంగ డప్పు వాయిద్యాల మధ్య అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించారు. ఆషాడం మాసంలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం బోనాలు సమర్పించినట్లు కుల సంఘాల ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో పూసల సంఘం మండల అధ్యక్షుడు కావేటి అనిల్ కుమార్, డివిజన్ సంఘం అధ్యక్షుడు ముద్రకోల ఆంజనేయులు, పూసల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుడ్ల రవి, కోశాధికారి కావేటి సత్యం ,రాజేశం, నర్సింలు, రమేశ్, సత్యం, వెంకట్రాములు, బాలరాజు, దేవరాజు, రాకేష్, శంకర్ ,తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లిలో రూ.23 లక్షల సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 26:

బాచుపల్లి డివిజన్ ఎస్‌వీఎస్ అబర్న్ కాలనీలో రూ. 23 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. కాలనీలో దెబ్బతిన్న రోడ్ల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 274వ డివిజన్ బాచుపల్లి పరిధిలోని ఎస్‌వీఎస్ అబర్న్ కాలనీలో రూ. 23 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్



హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. కాలనీలోని సీసీ రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గత నెలలో స్థానికులు ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వెంటనే స్పందించిన కొలన్ హన్మంత్ రెడ్డి సంబంధిత అధికారులతో చర్చించి, ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో సీఎంసీ నిధుల నుంచి రూ. 23 లక్షలు మంజూరు చేయించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కొలన్ హన్మంత్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి, తమ సమస్య పరిష్కారానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ ఇన్‌చార్జి కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కొలన్ జీవన్ రెడ్డి, రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గోల్కొండ బోనాల తొట్టెల ఊరేగింపులో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 26:

గోల్కొండలో శ్రీ జగదాంబిక అమ్మవారి బోనాల సందర్భంగా నిర్వహించిన తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గోల్కొండకు చెందిన రాఘవ, రాహుల్, వరుణ్ తేజ్, ఎల్ఎన్ఆర్ వారి ఆహ్వానం మేరకు నిర్వహించిన శ్రీ జగదాంబిక అమ్మవారి బోనాల తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో



కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ జగదాంబిక అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమం సందర్భంగా తొట్టెల ఊరేగింపు నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నేమూరి రాములు గౌడ్, క్యాతం అశోక్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంజయ్ గాంధీ నగర్‌లో నూతన ప్రింటింగ్ షాప్ ప్రారంభించిన

-ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 26:

యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తూ కొత్త వ్యాపారాలను ప్రారంభించడం సమాజానికి ఆదర్శమని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంవైటీఐఎన్ ఎడిటింగ్ అండ్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్‌ను ఆయన ప్రారంభించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వార్డు నం.281, సంజయ్ గాంధీ నగర్ గుబురుగుట్టలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంవైటీఐఎన్ ఎడిటింగ్ అండ్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్‌ను బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ



వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమానులను అభినందించిన ఎమ్మెల్యే, వారి వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని కొత్త వ్యాపారాలను ప్రారంభించడం సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఇటువంటి యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ ఛైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, చింతల్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీక్, డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు జైహింద్, కార్తీక్ గౌడ్, బీఆర్ఎస్ నాని, లక్ష్మణ్ గౌడ్, అల్లావుద్దీన్, షకీల్, ఉదయ్, సురేష్, టింకు, షాప్ యజమానులు, వారి కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ ద్వారా దేశ ప్రజలకు దిశానిర్దేశం చేసిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ



-తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం జూలై 26.

ప్రతి పౌరుడు దేశాభివృద్ధిలో తనవంతు బాధ్యతను నిర్వర్తించాలని, దేశ ప్రయోజనాలను సర్వోన్నతంగా భావించాలని మోదీ ఇచ్చిన పిలుపుకు కట్టుబడి ఉందాం...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్. గచ్చిబౌలి డివిజన్, నలగండ్ల అపర్ణ సైబర్ కమ్యూన్ గేటెడ్ కమ్యూనిటీ లో నిర్వహించిన మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్ వీక్షణా కార్యక్రమంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి చంద్ర శేఖర్ జి, రాజ్యసభ సభ్యులు రేఖా శర్మ జీ, జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్ కీ బాత్ కార్యక్రమంలో మన ప్రధానమంత్రి మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగం ప్రతి భారతీయుడిలో దేశభక్తిని, సేవా తత్పరతను, అభివృద్ధి పట్ల బాధ్యతను మరింత బలోపేతం చేసేలా ఉందన్నారు, కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన అమర జవాన్లకు ప్రధానమంత్రి ఘన నివాళులర్పించడం ద్వారా వారి త్యాగం చిరస్మరణీయమైందని, వారి స్ఫూర్తితో దేశ యువత ముందుకు సాగాలని, దేశ యువతలో పెరుగుతున్న ఆవిష్కరణలు, శాస్త్ర--సాంకేతిక రంగాల్లో సాధిస్తున్న విజయాలను మోదీ ప్రత్యేకంగా అభినందించడం ద్వారా వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనలో యువతే ప్రధాన శక్తి అనే విషయాన్ని మరోసారి స్పష్టం చేశారన్నారు, ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో స్వదేశీ ఉత్పత్తులు, స్వదేశీ సాంకేతికత, పరిశోధనలు, స్టార్టప్‌లకు ప్రాధాన్యత ఇవ్వాలని దీని వలన దేశ ఆర్థికాభివృద్ధికి మరింత బలం చేకూరుతుందన్నారు, సమాజ సేవ, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల ద్వారానే బలమైన భారతదేశాన్ని నిర్మించగలమని ప్రధానమంత్రి స్పష్టం చేయడం అభినందనీయమన్నారు, ప్రతి పౌరుడు దేశాభివృద్ధిలో తనవంతు బాధ్యతను నిర్వర్తించాలని, దేశ ప్రయోజనాలను సర్వోన్నతంగా భావించాలని మోదీ గారు ఇచ్చిన పిలుపును హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామన్నారు,మోదీ నాయకత్వంలో సబ్ కా సాథ్ -- సబ్ కా వికాస్ -- సబ్ కా విశ్వాస్ -- సబ్ కా ప్రయత్న్ అనే స్ఫూర్తితో దేశం అన్ని రంగాల్లో వేగంగా పురోగమిస్తోందన్నారు, మోదీ అందించిన సందేశాలను, తెలియజేసిన విశేషాలను ప్రతి నాయకుడు, కార్యకర్త, ప్రతి పౌరుడు ప్రజల్లోకి తీసుకెళ్లి వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు హనుమంత్ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, కార్యదర్శి మాణిక్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు విజయేందర్ సింగ్, డివిజన్ అధ్యక్షులు శివా సింగ్, సీనియర్ నాయకులు వసంత్ యాదవ్, రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ మహేష్, నాయకులు వెంకటస్వామి రెడ్డి, రాయల్ , కిషన్ గౌలి, ప్రవీణ్, నాయకురాళ్ళు వరలక్ష్మీ, వినీత సింగ్, స్నిగ్ధ, మొదలగు వారు పాల్గొన్నారు.



# హామీలు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

-ప్రజా సమస్యను గాలికి వదిలేసిన మంత్రులు
-తెలంగాణ రాష్ట్రంలో సునామీల దూసుకొస్తుంది జనసేన
-తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం నిరంతర పోరాటం చేస్తాం
-ప్రత్యామ్నాయ శక్తిగా తెలంగాణ రాష్ట్రంలో జనసేన ఎదుగుతుంది
- ప్రజా కే ప్రజల కేంద్రంగా పరిపాలన జరగాలని నినాదం
-జనసేన లక్ష్యం ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ పోరాటం చేస్తున్న జనసేన
-ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన కన్వీనర్ గడాల

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 26





ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న సమస్యల పరిష్కారం లో విఫలం. జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి చేయడంలో ప్రభుత్వం విఫలం ఎల్ వలినో ప్రభావంతో వర్షాలు లేక రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మరల ప్రభుత్వం విఫలం. జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, జనసేన పార్టీ రాష్ట్ర చేరికల కమిటీ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ కోఆర్డినేటర్ వైద్య ఆరోగ్యశాఖ మాజీ సంచాలకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆదివారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జనసేన పార్టీ ప్రతిష్టత కోసం ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ, సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామన్నారు. రాష్ట్రంలో జనసేన పార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతామని, రాష్ట్రంలో రానున్న అన్ని ఎన్నికల్లో పోటీ చేసి జనసేన పార్టీ సత్తా చాటుతామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జనసేన పార్టీ పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఐదు అసెంబ్లీ ఒక పార్లమెంటు స్థానాల్లో జనసేన గెలవబోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 పేజీల మేనిఫెస్టో విడుదల చేసి 400 హామీలు ఇచ్చిందని 20% హామీలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ పాలన రెండున్నర సంవత్సరాల పూర్తయిందని రైతు సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. పకృతి విపత్తుల సమయంలో ప్రభుత్వాలు ముందస్తు ప్రణాళిక సమీక్ష నిర్వహిస్తాయని ఎల్ లినో ప్రకృతి సమస్యను అంచనా వేసి రైతులను ప్రధానమైన పంటల వైపు నడిపించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎంతమంది రైతులకు యూరియా యాప్ అవగాహన ఉందని మూడు నిమిషాల్లోనే యాప్ క్లోజ్ అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రధాన ప్రతిపక్షమైన బారాస కాంగ్రెస్కు బీ టీమ్లు వ్యవహరిస్తుందని ప్రజా సమస్యలు గాలికి వదిలేసి కుమ్ములాడుకుంటున్నారు విమర్శించారు. భద్రాద్రి జిల్లా లో ఏజెన్సీ ప్రాంతం ఎక్కువగా ఉందని ఏజెన్సీలో ఆదివాసి ప్రజల ఆరోగ్యాన్ని ప్రభుత్వం గాలికి వదిలేసిందని మలేరియా నివారణకు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఫాగింగ్ స్ప్రేయింగ్ దోమతెరలు ఆదివాసి ప్రజలకు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. ఆ ప్రజల ఆరోగ్య విషయంలో ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తే రానున్న రోజుల్లో రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ విధించాల్సి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో పోడు భూముల సమస్య తీవ్రంగా ఉందని అశ్వాపురంలో ఆదివాసీలు పొట్టకూటు కోసం సాగు చేస్తున్న భూమిలో సాగిస్తున్న పోడు భూములు మహిళలపై దాడులు చేసి ఆదివాసీల ఆదివాసి గిరిజన మహిళలపై దాడులను ఖండిస్తున్నామని, అమాయక ప్రజలు సాగు చేసుకుంటూ ఉంటే ఏం దోచుకున్నారని దాడులు చేస్తారని విమర్శించారు ఆదివాసి గిరిజనులు సాగు చేసుకుంటే తప్ప పొట్టకూటి కోసం సాగు చేసేరా తప్ప ఎవరిని దోచుకోలేదే అని ప్రభుత్వాన్ని నిలదీశారు. యువత మహిళలు నిరుద్యోగులు సమస్యలు పట్టించుకోలే పట్టించుకోవడంలేదని సమస్యల పరిష్కారం కోసం అన్ని వర్గాల ప్రజలు రోడ్లెక్కుతున్నారన్నారు. ప్రతివారం జిల్లాకు ముగ్గురు మంత్రులు వస్తున్నారని సమస్యల పరిష్కారంలో మాత్రం చరవడం లేదని విమర్శలు చేశారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలకు అండగా ఉంటుందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రభుత్వానికి సహకరిస్తున్నారే తప్ప సమస్యల పరిష్కారానికి ఉద్యమ పార్టీ నేతగా పోరాటాలు చేయడం లేదన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో యువతకు ఉపాధి కల్పన కోసం కొత్తగా పరిశ్రమలు తీసుకురాలేదని ఉన్న పరిశ్రమలే నిర్లక్ష్యానికి గురవుతుందని విమర్శించారు కేటీపీఎస్ రెండో దశ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి. సింగరేణి కార్మికుల కష్టాలను సమస్యలను తీర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గుడ్ గవర్నెన్స్ ట్రాన్స్ఫర్స్ పాలసీ జనసేన పార్టీ విధానమని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గ నిర్వహించే పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా అందిస్తున్న సేవలు దేశంలోనే మొదటి స్థానంలో నిలిచాయని గుడ్ గవర్నెన్స్ కి ఉదాహరణ అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించామని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ క్షేత్రస్థాయిలో సమస్యను ప్రశ్నిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేటలో ఆగస్టు 2(ఆదివారం ) న నిర్వహించే జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. దమ్మపేటలో నిర్వహించే కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జనసేన రాష్ట్ర నాయకులు రాము యాదవ్ , ఖమ్మం జిల్లా ఇంచార్జ్ ఉ మిరియాల రామకృష్ణ, జనసేన జిల్లా నాయకులు సాదిక్, జనసేన వీర మహిళ దివ్య,సోజన్య ములకలపల్లి మండల అధ్యక్షుడు తాటికొండ ప్రవీణ్ చంద్రుగొండ మండల అధ్యక్షుడు వేణు దమ్మపేట మండల అధ్యక్షుడు రహీం జూలూరుపాడు మండల అధ్యక్షుడు ఉషికల రమేష్ పాల్గొన్నారు.

# స్వేత శుభం సొసైటీ సమస్యలపై ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హామీ

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 26:



ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టి మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కొంపల్లి మున్సిపల్ పరిధిలోని స్వేత శుభం సొసైటీని సందర్శించిన ఆయన నివాసులతో సమావేశమై సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపల్ సర్కిల్ వార్డు నం.288 పరిధిలోని స్వేత శుభం సొసైటీని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సందర్శించి నివాసులతో ఆత్మీయంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సొసైటీ అభివృద్ధికి అందించిన సహకారానికి నివాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తాగునీటి సరఫరా, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, మెట్రో ఫ్లైఓవర్ పనులు నెమ్మదిగా సాగుతున్న అంశాలను ఆయన దృష్టికి తీసుకువచ్చి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. నివాసుల సమస్యలను విన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సొసైటీకి అనుసంధానంగా నిర్మించనున్న రహదారికి ఇప్పటికే పరిపాలనా అనుమతులు లభించాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే జయభేరి పార్కులో పికిల్‌బాల్ కోర్టు, వాకింగ్ ట్రాక్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని, నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, ఇంజినీరింగ్, వాటర్ వర్క్స్ శాఖల అధికారులు, సొసైటీ చైర్మన్ సృజన రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి రమేష్ కుమార్, కోశాధికారి శివకుమార్ రెడ్డి, డైరెక్టర్ ఆచ వినయ్, సభ్యులు జోగారావు, దామోదర్, సుప్రజిత్, వాణి, సొసైటీ నివాసులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియలో ఓట్లు రద్దు కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిది

-కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

కామారెడ్డి ,జూలై 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దోమకొండ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కామారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్న సర్వప్రక్రియపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూగ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు తొలిగిపోకుండా కార్యకర్త బాధ్యతగా చూడాలని కోరారు.కామారెడ్డి నియోజకవర్గంలో 267 బూతుల్లో ప్రతి ఒక్కరు ఓటు పోకుండా చూసుకోవాలని,ఎన్యూమరేషన్ ఫామ్ ఇచ్చిన తరువాత తప్పనిసరిగా డిజిటలైజేషన్ పూర్తి చేసుకోవాలని అన్నారు.ఒకవేళ ఫామ్ ఇచ్చినా కూడా డిజిటలైజేషన్ కాకపోతే ఓటు తొలగిపోతుందని గుర్తు చేశారు.ఎవరైనా ఓటు తొలిగిపోతే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాల్సిందిగా సూచించారు.దోమకొండ మండలంలో అన్ని గ్రామాలలో 90% పైగా ఓటరు ప్రక్రియ పూర్తయిందని పట్టణాల్లో కొంచెం నెమ్మదిగా జరుగుతుందన్నారు.ఒక ఓటరు స్థానికంగా 6 నెలల పాటు ఉన్నట్లయితే వారికి ఉన్న చోట ఓటు హక్కు పొందే అవకాశం వస్తుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో దోమకొండ మండలంలోని పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోరింటాకు రంగుల్లో మెరిసిన మహిళా ఐక్యత

-ఆషాఢ వేడుకలకు నంగునూరు రెడ్డి సంఘం వేదిక



నంగునూరు, జూలై 26(తెలంగాణ పత్రిక):



సంప్రదాయాలను సంరక్షించడంలో మహిళల పాత్ర ఎంత కీలకమో మరోసారి చాటిచెప్పేలా సిద్దిపేట జిల్లా నంగునూరు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గోరింటాకు పండుగ ఘనంగా నిర్వహించారు. ఆషాఢ మాస ఉత్సవాల సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం మహిళల ఐక్యతకు, సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా నిలిచింది. నేటి ఆధునిక జీవనశైలిలో కుటుంబ సభ్యులు, బంధువులు ఒకచోట చేరే అవకాశాలు తగ్గుతున్న నేపథ్యంలో గోరింటాకు పండుగ మహిళలకు అనుబంధాలను మరింత బలోపేతం చేసే వేదికగా మారింది. గోరింటాకు పెట్టుకుంటూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్న మహిళలు ఆషాఢ మాస విశిష్టతను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వల్లపురెడ్డి స్వప్న, చౌడుచర్ల మమత, మెతుకు మాధవి, వల్లపురెడ్డి రమ, పప్పు నవనిత, వల్లపురెడ్డి శశికళ, ముత్తయ్యగారి కవిత, తుమ్మకోలు మాధవి పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. మహిళలు కేవలం కుటుంబ బాధ్యతలకే పరిమితం కాకుండా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ముందుండి పాల్గొంటున్నారనే విషయాన్ని ఈ వేడుక మరోసారి రుజువు చేసిందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. సంప్రదాయాల పరిరక్షణతో పాటు మహిళల మధ్య ఆత్మీయతను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ సమాజానికి ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు.

## నంగునూరులో మూడు రోజుల విత్తన మేళా

-రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో....

నంగునూరు, జూలై 26(తెలంగాణ పత్రిక):

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా నంగునూరు రైతు వేదికలో జూలై 27, 28, 29 తేదీలలో మూడు రోజుల పాటు విత్తన మేళా నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి గీత తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు అనువైన పంటల విత్తన రకాలను అందుబాటులో పెడుతున్నట్లు వెల్లడించారు. ఈ విత్తన మేళాలో చిరుధాన్యాలు, పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయల పంటలకు సంబంధించిన నాణ్యమైన విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన విత్తనాల వినియోగం ద్వారా పంటల దిగుబడిని పెంచుకోవడంతో పాటు సాగు వ్యయాలను తగ్గించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ అవసరాలకు అనుగుణంగా విత్తనాలను కొనుగోలు చేసుకోవాలని కోరారు. జూలై 27 నుంచి 29 వరకు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి నంగునూరు రైతు వేదికలో ఈ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి గీత విజ్ఞప్తి చేశారు.

## వేములవాడ వృద్ధాశ్రమాన్ని సందర్శించిన జమ్మికుంట జడ్పీ హెడ్‌మాస్టర్ పొత్తూరి దేవదాస్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 26, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని 15వ వార్డు చెక్కపల్లి రోడ్డులో ఉన్న యువచైతన్య దీపం ఫౌండేషన్ నిర్వహిస్తున్న నిరాశ్రయుల వృద్ధాశ్రమాన్ని జమ్మికుంట జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల హెడ్‌మాస్టర్ శ్రీ పొత్తూరి దేవదాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు శేఖర్ సేనాపతి ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానం చేసి స్వాగతం పలికారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులతో మాట్లాడిన దేవదాస్, ఒక సాధారణ తాపీ మేస్త్రి కార్మికుడిగా జీవితాన్ని ప్రారంభించిన శేఖర్ సేనాపతి నేడు తన సొంత ఇంటినే ఆశ్రమంగా మార్చి నిరాశ్రయ వృద్ధులను కుటుంబ సభ్యుల్లా ఆదరిస్తూ సేవ చేయడం ఎంతో ఆదర్శనీయమని ప్రశంసించారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని, శేఖర్ సేనాపతి వంటి సేవాభావం కలిగిన వ్యక్తులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

## క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆళ్లపల్లిలో జైలు భరో

-కార్మికులంతా రావాలి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబి



ఆళ్లపల్లి జులై 26 (తెలంగాణ పత్రిక)

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10 వ తేదీన జరిగే జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, ఆళ్ళపల్లి మండల కన్వీనర్ ఎస్.సుగుణ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం మండల పరిధిలోని జిన్నెలగూడెం గ్రామంలో వై.కృష్ణ కుమారి అధ్యక్షతన జరిగిన సీఐటీయూ మండల జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని, మాట్లాడుతూ.. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నూతన విత్తన చట్టం, విద్యుత్ చట్టం, వీబీజీ రామ్ జీ చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి 29 చట్టాలను యదావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో ఆగస్టు 10న జరిగే జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. భవిష్యత్తులో కార్మిక వర్గం నాలుగు లేబర్ కోడ్ లు రద్దయి 29 చట్టాలు పునరుద్ధరణ అయ్యేవరకు పోరాటం చేస్తమనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో చంద్రకళ, సునీత, లక్ష్మి కాంత, అనసూయ, తిరుపతమ్మ, పద్మ, రాంబాయి, బాలమ్మ, లీలావతి, అన్నపూర్ణ, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 9 న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ను విజయవంతం చేయాలి

-ఛలో కొత్తగూడెం కార్యక్రమం నిర్వహిస్తున్నాం.
-తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వర రావు



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 26

ఆదివారం లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రం లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశం తుడుందెబ్బ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వర రావు పాల్గొని మాట్లాడుతూ జిల్లా కేంద్రం లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ను ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఆదివాసీ వారి వారి గ్రామంలో ఆదివాసీ జెండా ఎగురవేసి అంతరం జిల్లా కేంద్రానికి చేరుకోవాలని తెలియజేశారు. ఆగస్టు 9 ను ఐక్యరాజ్య సమితి గుర్తించి నప్పటికీ ఆదివాసీ దినోత్సవం ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించక పోవటం బాధాకరం అని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలనీ డిమాండ్ చేశారు. వచ్చే నెల 9 న జరిగే ఛలో కొత్తగూడెం ను ఆదివాసీ నాయకులూ , కార్యకర్తలు, మేధావులు,విద్యార్థులు,ఉద్యోగులు మహిళలు,అందరూ అధిక సంఖ్యలో లో పాల్గొని విజయవంతం చేసి కొత్తగూడెం నడి బొడ్డున ఆదివాసీ ల సత్తా ను చూపించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆదివాసీ ప్రజలకు, సమాజానికి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడెం డివిజన్ అధ్యకులు పాయం లక్ష్మీనర్సు, జోగ శ్రీను( జిల్లా నాయకులు ) కోర్స శరత్ (ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి), గొప్ప రమేష్ లక్ష్మీదేవిపల్లి మండల కార్యదర్శి, కురసశీ కుమార్ మండలనాయకులు.తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28న నేరెళ్లకు కవిత గంధం గోపాల్ కుటుంబానికి పరామర్శ

సిరిసిల్ల (ప్రత్యేక ప్రతినిధి)




బీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత ఈనెల 28న రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్ల గ్రామంలో పర్యటించనున్నారు. ఇటీవల మరణించిన స్థానిక నివాసి స్వర్గీయ గంధం గోపాల్ కుటుంబాన్ని ఆమె ప్రత్యక్షంగా కలిసి పరామర్శించనున్నారు. గోపాల్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి పార్టీ పరంగా ధైర్యాన్ని, ఓదార్పును అందించడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశమని పార్టీ వర్గాలు వెల్లడించాయి. అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా పర్యటనలకు ప్రాధాన్యం ఇస్తున్న కవిత, ఈ క్రమంలోనే నేరెళ్ల పర్యటనను ఖరారు చేసుకున్నారు. పరామర్శ కార్యక్రమం అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలతో కూడా ఆమె భేటీ అయ్యే అవకాశం ఉంది. కవిత రాక నేపథ్యంలో సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు భారీ స్వాగత ఏర్పాట్లు చేస్తున్నాయి. బాధితులకు అండగా నిలవడంలో భాగమే ఈ పర్యటన అని పార్టీ నాయకులు స్పష్టం చేస్తున్నారు.

# భారత సైనికుల త్యాగమే దేశానికి రక్ష

-విజయ్ దివస్ సందర్భంగా సైనికులకు సన్మానం

కామారెడ్డి, జూలై 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో కార్గిల్ యుద్ధంలో భారత సైనికుల వీరోచిత పోరాటం వల్లనే దేశానికి విజయం సాధించడం జరిగిందని ఈ దేశంలోని ప్రజల ప్రాణాలను కాపాడడం కోసం నిరంతరాయంగా పాటుపడుతున్న భారత సైనికుల సేవలు ఎంతో విలువైనవని అన్నారు.ఈ దేశం కోసం ప్రాణం త్యాగానికి కూడా వెనకాడని వ్యక్తులే భారత సైనికులని ఆ సైనికుల త్యాగాన్ని ప్రతి ఒక్కరు





గుర్తుంచుకోవాలని అన్నారు.ఈ దేశం కోసం బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ లో పనిచేస్తున్న సైనికులు బండి ప్రభాకర్,మొతాజి బాలకిషన్,రిటైర్డ్ మిలటరీ సైనికులు షేక్ గౌస్ ఉద్దీన్, ఏదుల్లా రంజిత్ రెడ్డి లను సన్మానించడం జరిగింది. దేశ యువత సైన్యంలో పనిచేయడానికి ముందుకు రావాలని,ఈ దేశం కోసం ఎందరో సైనికులు ప్రాణాలను అర్పించారని వారందరికీ నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. కార్గిల్ యుద్ధం 527 మంది వారి ప్రాణాలను దేశం కోసం అర్పించారని వారు త్యాగం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ చిలువేరి మారుతి,కార్యదర్శి కిరణ్ కుమార్,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు పర్శ వెంకటరమణ,కొంక దేవేందర్,శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

# ఆళ్ళపల్లి మండలకేంద్రంలో SIR కార్యక్రమం

-ఓటు హక్కుపై అవగాహన కల్పించిన కాంగ్రెస్ నాయకులు

ఆళ్ళపల్లి జూలై 26(తెలంగాణ పత్రిక)

మండలకేంద్రంలో ఈరోజు ఆళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ూ×= ప్రోగ్రాం నిర్వహించబడింది ఈ సందర్భంగా మండల ఇంచార్జ్ రానా ప్రతాప్ రాథోడ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క పౌరుడు తమ విలువైన ఓటు హక్కును ూ×= ప్రక్రియ ద్వారా తప్పకుండా నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో



ఓటు హక్కు అత్యంత ప్రధానమైనదని, దానిని ఎవరూ వదులుకోవద్దని సూచించారు. కార్యక్రమం అనంతరం నాయకులు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పర్యటించి ఓటర్లకు SIR ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఓటు నమోదు, సవరణలకు సంబంధించిన వివరాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రానా ప్రతాప్ రాతోడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాదే కేశవ రెడ్డి,మాజీ వీరా పడిగ సమ్మయ్య,మండల సీనియర్ నాయకులు వీణ అతహర్,ఆళ్ళపల్లి సర్పంచ్ వాసం సుష్మిత, రామానుజగూడెం సర్పంచ్ మోకాళ్ళ చంద్రశేఖర్,పానుగంటి మంగ, పద్మ సంపత్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కార్గిల్ విజయ్ దివస్ 5కే రన్

తెలంగాణ పత్రిక జూలై 26 జనగామ

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా జనగామ రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జనగామలోని బతుకమ్మకుంట వద్ద 5కే రన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కార్గిల్ అమరవీరులకు నివాళులర్పిస్తూ ఈ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కసాబు రమేష్ మాట్లాడుతూ, "మన వీర జవాన్ల ఋణం ఎంత చేసినా తీర్చుకోలేం. వారు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ రక్షణ కోసం అలుపెరగని




పోరాటం చేస్తున్నారని వారి త్యాగస్ఫూర్తిని ప్రతి భారతీయుడు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. 5కె రన్ దేశభక్తి నినాదాల మధ్య ఉత్సాహభరితంగా సాగగా, వీర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ యువత దేశసేవ పట్ల అంకితభావంతో ముందుకు సాగాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ 5కే రన్ కార్యక్రమంలో పానుగంటి శ్రీనివాస్, పిట్టల సత్యం, మల్లికార్జున చారి, అబ్బాస్, రాంచందర్, ఆంజనేయులు, శ్రీరాముల మల్లేష్, బాల్నె నాగరాజు, నల్ల మధు, అరవింద్, మురళీకృష్ణ, చంద్రశేఖర్, శాడ పోచయ్య, నవీన్, కుమారస్వామి, భాస్కర్, శ్రవణ్, సందీప్ అబ్బాస్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థి,యువజన ఉద్యమ విజయం

తెలంగాణ పత్రిక జూలై 26 భువనగిరి

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిన పరిస్థితి రావడం దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత ఐక్యంగా సాగించిన ఉద్యమ విజయానికి నిదర్శనమని,పోరాట స్ఫూర్తితో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలకై ఉద్యమిద్దామని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయం భువనగిరి లో నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ, సీబీఎస్ఈ మూల్యాంకనంలో జరిగిన వైఫల్యాలు, సీయూఈటీ పరీక్షల నిర్వహణలో ఎన్టీఏ చేసిన తప్పిదాలు, విద్య కేంద్రీకరణ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు చేపట్టిన ఉద్యమాలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీవ్ర నిర్బంధంతో అణచివేయాలని




ప్రయత్నించిందని విమర్శించారు.ఢిల్లీ పార్లమెంట్ మార్చ్ సందర్భంగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై లాఠీచార్జీలు, బాష్పవాయువు ప్రయోగాలు, పెల్లెట్ దాడులు వంటి దమనకాండకు పాల్పడిందన్నారు. ఈ నిర్బంధాలను ఏమాత్రం లెక్కచేయకుండా ధైర్యంగా ఎదుర్కొని, తమ రక్తాన్ని చిందించి ఉద్యమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, యువతకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతోనే పోరాటం ముగియలేదని, దేశ విద్యా వ్యవస్థను కాపాడేందుకు విద్య కేంద్రీకరణ విధానాలను పూర్తిగా




వెనక్కి తీసుకునే వరకు, ఎన్టీఏను రద్దు చేసే వరకు, జాతీయ విద్యా విధానం ( ఎన్ ఈ పి 2020)ను ఉపసంహరించుకునే వరకు ఉద్యమాన్ని మరింత విస్తృతంగా కొనసాగించాల్సిన బాధ్యత విద్యార్థులు,యువతపై ఉందని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధుక్రిష్ణ,జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్, దయ్యాల మల్లేష్, ఎండీ.సలీంసర్కార్, బండారు శ్రావణ్,జిల్లా కమిటీ సభ్యులు సుందర్, నత్తి నరేష్ లు పాల్గొన్నారు.

## ఆర్అండ్ బి అనుమతుల తోనే తహసిల్దార్ కార్యాలయ గోడలు కూల్చుతున్నారా

-బిఆర్ఎస్ నాయకులు సూది రెడ్డి గోపాలకృష్ణారెడ్డి

తెలంగాణ పత్రిక జూలై 26, అశ్వాపురం :



మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో రెండు గదులకు మధ్యన ఉన్న గోడలు కూల్చి ఒకే ఛాంబర్ గా చేయడానికి అనుమతులు ఎవరు ఇచ్చారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి రెవెన్యూ అధికారులను సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని కోరినట్లు ఆయన తెలిపాడు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాస్తు పేరుతో స్థానిక తహసిల్దార్ ఇష్టానుసారంగా పురాతన కాలంగా ఉన్న గోడలను కూల్చి భవన నాణ్యతను దెబ్బతీస్తున్నాడని తెలిపాడు. గోడలు కదిలించడం వల్ల భవనం పటిష్టతకు భంగం కలగడంతో పాటు కూలే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా భవనంలోని గదులను మార్పులు చేర్పులు చేసేందుకు ఆ శాఖ ఉన్నతాధికారులు, అలాగే ఆర్ అండ్ బి అనుమతులు తీసుకున్నార అని ఆయన ప్రశ్నించాడు. భవనంలోని అంతర్భాగంలో ఉన్న గదులను మార్పు చేసేందుకు ఎన్ని నిధులు వచ్చాయో స్థానిక రెవెన్యూ అధికారులు తెలపాలని ఆయన కోరారు. అంతేకాకుండా రెవెన్యూ కార్యాలయంలో కొందరు వ్యక్తుల తో పాటు మరి కొందరు విలేకరులు కూడా ఉదయం నుండి సాయంత్రం వరకు ఉంటూ ఉంటూ వారి వ్యక్తిగత పనులను చేయించుకుంటున్నారని ఆరోపించారు. కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తులు తహసిల్దార్ చాంబర్లో గంటల తరబడి కూర్చోవడం వలన రెవెన్యూ కార్యాలయానికి వివిధ పనులపై మండల నలుమూలల నుండి వస్తున్న ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఇక్కడి రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న తీరును ఆ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

## బాధిత కుటుంబాలకు భరోసాగా ఉంటా మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు

తెలంగాణ పత్రిక జులై 26 నల్గొండ :




నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం బాపూజీ నగర్‌కు చెందిన గుడుగుంట్ల ప్రసాద్ (31) వెంకటాద్రిపాలెం సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం పట్ల మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు తీవ్ర దిగ్భ్రాంతిని, ఆవేదనను వ్యక్తం చేశారు. లారీ ఢీకొన్న ప్రమాదంలో ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందడం తనను ఎంతో కలచివేసిందని ఆయన పేర్కొన్నారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే స్పందించిన భాస్కరరావు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని, మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి, అండగా ఉంటామని భరోసానిచ్చారు. అదేవిధంగా, ఈ ప్రమాదంలో బైక్‌పై ఉండి తీవ్రంగా గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరు వ్యక్తులను కూడా ఆయన పరామర్శించారు. గాయపడిన వారికి మెరుగైన, అత్యవసర వైద్యం అందించాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, మొండికత్తి లింగయ్య, పెరుమాళ్ళ ధనమ్మ, దోరేపల్లి లింగయ్య, ఏడుకొండలు, సత్యనారాయణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## విమానయాన రంగంలోకి అదానీ గ్రూప్..
# క్లారిటీ ఇచ్చిన సంస్థ

-ఎయిర్‌లైన్ వార్తలను ఖండించిన అదానీ
-అలాంటి ప్రతిపాదన లేదని స్పష్టీకరణ
-ప్రచారం పూర్తిగా నిరాధారమన్న సంస్థ
-ఎయిర్‌పోర్ట్ సిటీల అభివృద్ధి మాత్రం కొనసాగుతుందని వెల్లడి




విమానయాన వ్యాపారంలోకి అడుగుపెట్టనున్నట్లు వస్తున్న వార్తలను అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఖండించింది. తాము ఆ రంగంలోకి ప్రవేశించే ప్రతిపాదననేమీ పరిశీలించడం లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు అదానీ ఎంటర్‌ప్రైజెస్ అధికార ప్రతినిధి ప్రకటన విడుదల చేశారు. ఎయిర్‌లైన్ ప్రారంభించనున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని, వాస్తవ విరుద్ధమని పేర్కొన్నారు. ఇటీవల అదానీ గ్రూప్ విమానయాన రంగంలోకి ప్రవేశించనున్నట్లు కొన్ని మీడియా కథనాలు, మార్కెట్‌లో ఊహాగానాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో సంస్థ స్పందించింది. అదానీ ఎయిర్‌పోర్ట్స్ ఇటీవల రూ.20 వేల కోట్లకు పైగా పెట్టుబడితో ఐదు రాష్ట్రాల్లోని ఆరు విమానాశ్రయాల పరిధిలో సమీకృత 'ఎయిర్‌పోర్ట్ సిటీ'ల అభివృద్ధి ప్రణాళికను ప్రకటించింది. అయితే, దీనికి ఎయిర్‌లైన్ సేవలు ప్రారంభించాలనే ఉద్దేశంతో ఎలాంటి సంబంధం లేదని సంస్థ స్పష్టం చేసింది.

# మారుతి బ్రెజ్జా ఫేస్‌లిఫ్ట్ వచ్చేసింది..
## కొత్త లుక్, 5-స్టార్ సేఫ్టీ, అదిరే ఫీచర్లతో ఎంట్రీ!

**రూ.11 వేల టోకెన్ అమౌంట్‌తో బుకింగ్స్ ప్రారంభం**
**10.1 అంగుళాల టచ్‌స్క్రీన్, 360 డిగ్రీల కెమెరా**
**అన్ని వేరియంట్లలో 6 ఎయిర్‌బ్యాగ్స్**
**భారత ఎన్‌క్యాప్‌లో 5-స్టార్ రేటింగ్**
**పెట్రోల్, టర్బో, సీఎన్‌జీ ఇంజిన్ ఆప్షన్లు**

మారుతి సుజుకి భారత మార్కెట్లో కొత్త బ్రెజ్జా ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌ను అధికారికంగా విడుదల చేసింది. కొత్త డిజైన్, మరిన్ని ప్రీమియం ఫీచర్లు, మెరుగైన భద్రతా వ్యవస్థతో ఈ ఎస్‌యూవీని తీసుకొచ్చింది. బ్రెజ్జా LXI, VXI, ZXI, ZXI+ అనే నాలుగు వేరియంట్లలో లభిస్తుంది. రూ.11,000 టోకెన్‌తో బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. డిజైన్ పరంగా ముందు భాగంలో కొత్త గ్రిల్, రీడిజైన్ చేసిన బంపర్, కొత్త ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్స్, డీఆర్ఎల్స్ ఆకట్టుకుంటున్నాయి. కొత్త అలాయ్ వీల్స్‌తో పాటు వెనక భాగంలో టెయిల్ ల్యాంప్ డిజైన్‌ను కూడా మార్చారు. క్యాబిన్‌లో బ్లాక్-బ్రౌన్ డ్యూయల్ టోన్ థీమ్‌ను కొనసాగిస్తూ 10.1 అంగుళాల టచ్‌స్క్రీన్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లే, అలెక్సా సపోర్ట్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, వైర్‌లెస్ ఛార్జర్, ఆటో క్లైమేట్ కంట్రోల్, 360 డిగ్రీ కెమెరా వంటి ప్రీమియం ఫీచర్లను జోడించారు. భద్రతకు కూడా కంపెనీ పెద్దపీట వేసింది. అన్ని వేరియంట్లలో 6 ఎయిర్‌బ్యాగ్స్, ఈఎస్‌పీ, హిల్ హోల్డ్ అసిస్ట్, ఏబీఎస్-ఈబీడీ, చైల్డ్ సీట్ మౌంట్స్, టీపీఎంఎస్, బ్లైండ్ స్పాట్ వార్నింగ్, రియర్ క్రాస్ ట్రాఫిక్ అలర్ట్, సేఫ్ ఎగ్జిట్ వార్నింగ్, ఫ్రంట్ పార్కింగ్ సెన్సర్లు వంటి ఫీచర్లు ఉన్నాయి. ఈ కొత్త బ్రెజ్జాకు భారత్ ఎన్‌సీఏపీలో 5-స్టార్ సేఫ్టీ రేటింగ్ కూడా లభించింది. ఇంజిన్ పరంగా 1.5-లీటర్ పెట్రోల్, 1.0-లీటర్ టర్బో పెట్రోల్, సీఎన్‌జీ అనే మూడు ఆప్షన్లు ఇవ్వనున్నట్లు కంపెనీ తెలిపింది. పెట్రోల్ మోడళ్లకు 6-స్పీడ్ మాన్యువల్, 6-స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌లు అందుబాటులో ఉంటాయి. సీఎన్‌జీ వేరియంట్‌కు మాన్యువల్ గేర్‌బాక్స్ మాత్రమే ఉంటుంది. ధరలు గత మోడల్‌తో పోలిస్తే కొద్దిగా పెరిగినా, అదనపు ఫీచర్లు, మెరుగైన భద్రత కారణంగా కొత్త బ్రెజ్జాపై మార్కెట్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.




# హార్దిక్ పాండ్యా కోసం చెన్నై భారీ ఆఫర్..
# ముంబై ఇండియన్స్ మెగా డిమాండ్

# క్రీడలు

ఐపీఎల్ 2027కు ముందు హార్దిక్‌ను దక్కించుకునేందుకు చెన్నై ప్రయత్నాలు
ఆయుశ్ మాత్రే, శివమ్ దూబేలను డిమాండ్ చేస్తున్న ముంబై ఇండియన్స్
మాత్రేను ఇచ్చేందుకు నిరాకరించి.. దూబే, బ్రెవిస్‌లను ఆఫర్ చేసిన చెన్నై
దూబే, బ్రెవిస్‌తో పాటు రూ.10 కోట్లు నగదు ఇచ్చేందుకు సీఎస్‌కే ప్రతిపాదన
చర్చలు విఫలమైతే రంగంలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్న కేకేఆర్

ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ముంబై ఇండియన్స్‌ను వీడనున్న స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను తమ జట్టులోకి తీసుకునేందుకు చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) తీవ్రంగా ప్రయత్నిస్తోంది. అయితే, ఈ మెగా ట్రేడింగ్ వ్యవహారంలో రెండు ఫ్రాంచైజీల మధ్య ఆసక్తికరమైన బేరసారాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. హార్దిక్‌ను వదులుకునేందుకు ముంబై ఇండియన్స్ భారీ ప్యాకేజీని డిమాండ్ చేస్తుండగా, చెన్నై అందుకు భిన్నమైన ప్రతిపాదనతో ముందుకొచ్చింది. 'హిందుస్థాన్ టైమ్స్' కథనం ప్రకారం.. హార్దిక్ పాండ్యాకు బదులుగా తమకు యువ సంచలనం ఆయుశ్ మాత్రేతో పాటు విధ్వంసకర ఆల్‌రౌండర్ శివమ్ దూబేను ఇవ్వాలని ముంబై ఇండియన్స్ కోరినట్లు సమాచారం. గత ఐపీఎల్ సీజన్‌లో దాదాపు 180 స్ట్రైక్ రేట్‌తో అదరగొట్టిన 19 ఏళ్ల మాత్రేను తమ జట్టు పునర్నిర్మాణంలో భాగంగా కీలక ఆటగాడిగా ముంబై భావిస్తోంది. అందుకే అతడిని ట్రేడింగ్‌లో చేర్చాలని పట్టుబడుతోంది. అయితే, భవిష్యత్ స్టార్‌గా ఎదుగుతాడని భావిస్తున్న ఆయుష్ మాత్రేను వదులుకునేందుకు చెన్నై సూపర్ కింగ్స్ ఎంతమాత్రం సుముఖంగా లేదు. అతడిని కాపాడుకోవాలనే ఉద్దేశంతో ముంబైకి మరో ఆకర్షణీయమైన ఆఫర్‌ను ప్రతిపాదించింది. ఈ కౌంటర్ ఆఫర్‌లో భాగంగా శివమ్ దూబే, దక్షిణాఫ్రికా డైనమిక్ బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్‌లతో పాటు అదనంగా రూ.10 కోట్ల నగదును ముంబైకి ఇచ్చేందుకు సీఎస్‌కే సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే ముంబై ఇండియన్స్‌కు సుమారు రూ.20 కోట్ల విలువైన ప్రయోజనం చేకూరవచ్చు. పేస్ బౌలింగ్ చేయగల భారత మిడిల్ ఆర్డర్ ఆల్‌రౌండర్‌గా హార్దిక్ చాలా అరుదైన ఆటగాడు. అయినప్పటికీ ఐపీఎల్ 2026లో అతను కేవలం 206 పరుగులు చేసి, 4 వికెట్లు మాత్రమే తీయడంతో అతని ఇటీవలి ఫామ్ ఆందోళన కలిగిస్తోంది.




# వైభవ్ విషయంలో టీమిండియా క్లియర్ స్ట్రాటజీ..

భారత క్రికెట్‌లో సరికొత్త సంచలనంగా మారిన 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ విషయంలో టీమిండియా యాజమాన్యం, సీనియర్ ఆటగాళ్లు పక్కా వ్యూహంతో ముందుకెళుతున్నారు. సోషల్ మీడియా, బయటి ప్రపంచం మాటలు లాంటి అనవసర విషయాల వైపు దృష్టి మళ్లకుండా, కేవలం ఆటపైనే ఏకాగ్రత పెట్టేలా అతడిని తీర్చిదిద్దుతున్నారు. ఈ ఆసక్తికర విషయాన్ని వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ స్వయంగా వెల్లడించాడు. జింబాబ్వేతో జరిగిన రెండో టీ20 మ్యాచ్ అనంతరం విలేకరుల సమావేశంలో ఇషాన్ కిషన్ మాట్లాడాడు. వైభవ్ కెరీర్‌కు సంబంధించి జట్టు ఎలాంటి సలహాలు ఇస్తుందని అడిగిన ప్రశ్నకు బదులిచ్చాడు. "వైభవ్ చాలా తెలివైన కుర్రాడు. మైదానంలో, బయట ఎలా ఉండాలో అతనికి తెలుసు. కానీ, అతను వచ్చిన నేపథ్యం దృష్ట్యా అనేక పరధ్యానాలకు లోనయ్యే అవకాశం ఉంది. స్నేహితుల సర్కిల్‌లోనూ ఇలాంటివి ఎదురవుతాయి. నేను కూడా అలాంటి నేపథ్యం నుంచే వచ్చాను కాబట్టి, భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు దేనిపై దృష్టి పెట్టాలో నాకు బాగా తెలుసు" అని ఇషాన్ వివరించాడు."నేను మాత్రమే కాదు. అభిషేక్ శర్మ, అక్షర్ భాయ్ సహా జట్టులోని చాలా మంది సీనియర్లు వైభవ్‌తో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉంటారు. సోషల్ మీడియాలో ఏం జరుగుతోంది, బయట జనం ఏమనుకుంటున్నారు అనే విషయాల గురించి ఆలోచించకుండా, కేవలం క్రికెట్‌పైనే దృష్టి పెట్టేలా చూసుకుంటాం. పరుగులు చేయనప్పుడు బాడీ లాంగ్వేజ్ పడిపోకుండా ప్రోత్సహిస్తాం" అని ఇషాన్ తెలిపాడు. వైభవ్ అరుదైన ప్రతిభావంతుడని, అతని లాంటి ఆటగాడు క్రీజులో ఉంటే పవర్‌ప్లేలోనే 80-90 పరుగులు చేయగలడని ఇషాన్ ప్రశంసించాడు. "అంతటి ప్రతిభ ఉన్న యంగ్ ప్లేయర్ తప్పుడు కారణాల వల్ల దారి తప్పకూడదని మేము కోరుకుంటున్నాం. అతను, నేను ఒకే ప్రాంతం నుంచి వచ్చాం. కాబట్టి ఒక అన్నయ్యగా అతడిని సంతోషంగా ఉంచడం, ముఖ్యమైన విషయాలపై దృష్టి పెట్టేలా చేయడం మా బాధ్యత. మా కెరీర్ తొలినాళ్లలో మేము చేసిన పొరపాట్లను, ముఖ్యంగా మానసిక దృక్పథం, ఫిట్‌నెస్ విషయాల్లో చేసిన తప్పులను అతను పునరావృతం చేయకుండా చూసుకుంటాం. అతను తన క్రికెట్‌ను ఆస్వాదించాలన్నదే మా లక్ష్యం" అని ఇషాన్ కిషన్ స్పష్టం చేశాడు.



# ‘టాక్సిక్’ నుంచి యశ్ కొత్త లుక్.. కౌంట్‌డౌన్ పోస్టర్ అదిరింది!

‘కేజీఎఫ్’ సిరీస్‌తో పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన రాకింగ్ స్టార్ యశ్, తన తదుపరి చిత్రం ‘టాక్సిక్’తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. సినిమా విడుదలకు సరిగ్గా నెల రోజుల సమయం ఉన్న నేపథ్యంలో, చిత్ర బృందం యశ్ ఇంటెన్స్ లుక్‌తో కూడిన ఓ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా విడుదలైన ఈ పోస్టర్‌లో యశ్ స్టైలిష్‌గా, అంతే క్రూరంగా కనిపిస్తున్నారు. రక్తంతో తడిసిన చేతులతో, ప్రశాంతంగా సిగరెట్ కాలుస్తూ ఇంటెన్స్ లుక్‌తో ఆకట్టుకుంటున్నారు. ఈ లుక్ సినిమాలోని హింసాత్మక ప్రపంచాన్ని సూచిస్తున్నప్పటికీ, కథపై ఎలాంటి క్లారిటీ ఇవ్వకుండా ఉత్కంఠను పెంచుతోంది. “అతని చేతులకు రక్తం అంటింది” అనే క్యాప్షన్‌తో మేకర్స్ ఈ పోస్టర్‌ను పంచుకున్నారు. ‘టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్’ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ చిత్రానికి గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. యశ్‌తో కలిసి ఆమె ఈ కథను రాయడం విశేషం. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఏకకాలంలో రూపొందించి, పలు భారతీయ భాషల్లోకి డబ్ చేయనున్నారు. యశ్‌తో పాటు నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, హుమా ఖురేషి వంటి భారీ తారాగణం నటిస్తోంది. కేజీఎఫ్ సిరీస్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ల తర్వాత యశ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో ‘టాక్సిక్’పై అంచనాలు ఆకాశాన్ని అంటాయి. ఈ చిత్రం ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.







## ‘ఆదర్శ కుటుంబం’ నుంచి కీలక అప్‌డేట్..

విక్టరీ వెంకటేశ్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కొత్త చిత్రం నుంచి కీలక అప్‌డేట్ వచ్చింది. ‘ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47- ఏకే 47’ అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో వెంకీ పోషిస్తున్న పాత్ర పేరును మేకర్స్ తాజాగా వెల్లడించారు. ఈ సినిమాలో ఆయన ‘చిట్టి బాబు’ అనే పాత్రలో ప్రేక్షకులను అలరించనున్నారు. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ సోషల్ మీడియా ‘ఎక్స్’ వేదికగా ప్రకటించింది. రేపటి నుంచి సినిమాలోని ఒక్కో పాత్రను పరిచయం చేయబోతున్నట్లు తెలిపింది. ఇందులో భాగంగా వెంకటేశ్‌ను చిట్టి బాబుగా, హీరోయిన్ శ్రీనిధి శెట్టిని స్వర్ణగా, ఇతర నటులు యువీన పార్థవిని సంపూర్ణగా, రాజా ప్రజ్వల్‌ను సర్వగా పరిచయం చేయనున్నట్లు పేర్కొంది. ఇటీవలే నటుడు నారా రోహిత్ పుట్టినరోజు సందర్భంగా, ఆయన ఈ సినిమాలో నటిస్తున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీనికి సంబంధించి ఓ ప్రత్యేక పోస్టర్‌ను కూడా విడుదల చేయగా, అందులో ఆయన పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. గతంలో ‘వెంకీ77’గా ప్రచారంలో ఉన్న ఈ చిత్రంపై మొదటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. వెంకటేశ్ గత చిత్రం ‘సంక్రాంతికి వస్తున్నాం’ ఘన విజయం సాధించడం, దానికితోడు త్రివిక్రమ్ దర్శకత్వంలో ఆయన మొదటిసారి పూర్తిస్థాయి హీరోగా నటిస్తుండటంతో ఈ సినిమాపై ఆసక్తి రెట్టింపయింది.

## పాట పాడిన సూర్య.. ‘విశ్వనాథ్ - సన్స్’ నుంచి ‘ది వెడ్డింగ్ సాంగ్’ విడుదల



విలక్షణ నటుడు సూర్య కథానాయకుడిగా, ప్రముఖ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ‘విశ్వనాథ్ ఓ సన్స్’. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ తాజాగా తొలి పాటను విడుదల చేశారు. ‘ది వెడ్డింగ్ సాంగ్’ పేరుతో శనివారం విడుదలైన ఈ పాటకు జాతీయ అవార్డు గ్రహీత జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించగా, కెన్ కరుణాస్ సాహిత్యం సమకూర్చారు.

ఈ పాటలోని ప్రధాన ఆకర్షణ ఏమిటంటే, హీరో సూర్య స్వయంగా దీనికి గాత్రాన్ని అందించడం. ఒక ఉమ్మడి కుటుంబంలో జరిగే వివాహ వేడుక నేపథ్యంలో చిత్రీకరించిన ఈ గీతంలో సూర్య, కథానాయిక మమితా బైజు తమ డ్యాన్స్‌తో సందడి చేశారు. హై-ఎనర్జీ ఫెస్టివ్ ట్రాక్‌గా రూపొందిన ఈ పాట సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. కాగా, ఈ పాటను సూర్య స్టూడియోలో రికార్డ్ చేస్తున్న ఫొటోలను గతంలోనే జీవీ ప్రకాష్ కుమార్ సోషల్ మీడియా వేదికగా పంచుకున్న విషయం తెలిసిందే.

‘విశ్వనాథ్ ఓ సన్స్’ చిత్రాన్ని సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ సినిమాను ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఈ చిత్రంలో 40 ఏళ్ల అంతర్జాతీయ పిస్టల్ షూటర్ ‘సంజయ్ విశ్వనాథ్’ పాత్రలో సూర్య కనిపించనున్నారు. పెరుగుతున్న వయసుతో సంబంధం లేకుండా తన లక్ష్యం కోసం పోరాడే ఒక వ్యక్తి కథాంశంతో సాగే ఈ పాత్ర ఎంతో భావోద్వేగభరితంగా ఉండనుంది. సూర్య సరసన మమితా బైజు కథానాయికగా నటిస్తుండగా, రాధికా శరత్‌కుమార్, రవీనా టాండన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి నిమిష్ రవి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.

# తన మొదటి సినిమా వెనుక కథ చెప్పిన రకుల్



**కాలేజీలో ఉండగా వచ్చిన సినిమా ఆఫర్**
**కారు కొనాలనే ఉద్దేశంతోనే నటనకు ఓకే చెప్పానన్న రకుల్ ప్రీత్**
**చదువు పూర్తి చేశాకే ఇండస్ట్రీలోకి రీఎంట్రీ**
**ఎలాంటి గాడ్‌ఫాదర్ లేకుండా సొంతంగా ఎదిగానన్న రకుల్**

ప్రముఖ కథానాయిక రకుల్ ప్రీత్ సింగ్ తన సినీ ప్రస్థానం ప్రారంభమైన తీరు గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సినిమాలపై మక్కువతో కాకుండా, కేవలం ఒక కారు కొనుక్కోవాలనే లక్ష్యంతోనే తాను నటిగా మారినట్లు ఆమె వెల్లడించారు.

ఇటీవల జరిగిన ‘రైజింగ్ భారత్ సమ్మిట్’లో పాల్గొన్న రకుల్... తాను కళాశాలలో చదువుతున్న రోజుల్లోనే కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి అనుకోకుండా అవకాశం వచ్చిందని తెలిపారు. తన ఛాయాచిత్రాలను చూసిన కొందరు ప్రతినిధులు తన తండ్రిని సంప్రదించి, సినిమాలో నటించమని కోరారని ఆమె గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో తనకు సినిమాలపై పెద్దగా అవగాహన లేకపోయినప్పటికీ, వారు రూ.5 లక్షల పారితోషికం ఆఫర్ చేయడంతో వెంటనే అంగీకరించానని చెప్పారు.

ఆ డబ్బుతో కారు కొనుగోలు చేసి, తన స్నేహితుల బృందంలో సొంతంగా కారు కొన్న మొదటి అమ్మాయిగా నిలవాలనేదే తన అప్పటి ఏకైక ఆశయమని రకుల్ చిరునవ్వుతో తెలిపారు. ఆ సినిమా కోసం సుమారు 40 రోజుల పాటు చిత్రీకరణలో పాల్గొన్నానని, ఆ సమయంలో కెమెరా ముందు నటించడం తనకు ఎంతో నచ్చిందని వివరించారు.

అయితే, ముందుగా తన డిగ్రీ పూర్తి చేయాలని నిశ్చయించుకుని, ఆ తర్వాతే పూర్తిస్థాయిలో చిత్ర పరిశ్రమలోకి ప్రవేశించానని ఆమె పేర్కొన్నారు. ఎటువంటి సినీ నేపథ్యం (గాడ్‌ఫాదర్) లేకుండా 2013లో తిరిగి వచ్చి, ఇక్కడి పరిస్థితులను స్వయంగా నేర్చుకున్నానని స్పష్టం చేశారు. ప్రారంభ దశలో చదువు కారణంగా కొన్ని భారీ ప్రాజెక్టులను కూడా వదులుకోవాల్సి వచ్చిందని రకుల్ తెలిపారు.

రకుల్ 2009లో కన్నడ చిత్రం ‘గిల్లి’తో సినీ రంగప్రవేశం చేయగా, 2013లో విడుదలైన ‘వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్’తో తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ప్రస్తుతం ఆమె హిందీలో ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ‘రామాయణ’ చిత్రంలో శూర్పణఖ పాత్రలో కనిపించనున్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143